
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు




# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 30 నవంబరు 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 277

4

## తల ఎక్కడ పెట్టుకుంటావ్ జగన్‌రెడ్డీ?

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు



4

బాబాయి హత్యకేసు పక్కరాష్ట్రానికి..

## అబ్బాయి జైలుకి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



బాబాయ్ హంతకులను కాపాడాలన్న

## జగన్ కుట్ర బట్టబయలు


టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు
బొండా ఉమామహేశ్వరరావు

8

స్కూలుకు సరిగా వెళ్లుంటే...

# కోర్టు ఏం చెప్పింది తెలిసేది!





Live Law @LiveLawIndia · 3h

Venugopal: High Court said it should be at Amravati.

J. Joseph: Where do you want the High Court.

Venugopal: It ought to be in Amravati

4

ఇంకెంత కాలం సీమ ప్రజలను మోసగిస్తారు?

దొంగిలించిన నిధులు ఇవ్వమన్నందుకు

# సర్పంచ్‌లపై జగన్‌రెడ్డి పోలీసుల జులుం




5

తిరుపతిలో సర్పంచ్‌ల సమరశంఖారావం భగ్నం

# మహాపురుషుడి మైలురాళ్లు

## రావణ బ్రహ్మ



1961లో సీతారాముల కళ్యాణంలో
రావణ బ్రహ్మ సన్నివేశంలో
10 తలలు సహజంగా ఏర్పడే
సన్నివేశం కోసం
10 గంటల పాటు కదలకుండా
సింగల్ షాట్ తీసిన
మొండితనం పేరు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## తల్లీ బిడ్డ చల్లగా...

ప్రధానమంత్రి మాతృత్వ
యోజన పథకానికి రాష్ట్ర వాటా
జతచేర్చి మొదటి కాన్పుకు
రూ.6,000 ఆర్థిక సాయం
అందించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


ఇరుగు పొరుగును
మరవకుండానే మనవారికింత
మేలు చేయడం మన ధర్మం.
తెలుగుగంగ
మన మానవతా దృక్పథానికి
ప్రతిబింబం.
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
141
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
నేడు
సుపరిపాలన
గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా 'గ్రామ సచివాలయాలు' మరియు పట్టణాలలో 'వార్డు సచివాలయాలు' ఏర్పాటు చేసి గ్రామ మరియు ఆయా వార్డుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వ పథకాలన్నింటిని ప్రజల దగ్గరకు తీసుకుపోయేందుకు కేంద్రంగా చేస్తాం. అంతేకాదు లంచాలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలన్ని 50 ఇళ్ళకు ఓ గ్రామ వాలంటీరు లేదా వార్డు వాలంటీర్లచే డోర్ డెలివరి చేయిస్తాం.
వాలంటీర్ వ్యవస్థను
తీసుకొచ్చి అవినీతిని పెంచి
పోషిస్తున్నారు - ప్రతి పనికీ
జె-ట్యాక్స్ వసూలు
పరిపాలన గాలికి - జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కి

# స్కూలుకు సరిగా వెళ్లి ఉంటే కోర్టు ఏం చెప్పిందో అర్ధమయ్యేది?

## సుప్రీం ఉత్తర్వులకు వక్రభాష్యం చెబుతూ మీడియాపై జె-గ్యాంగ్ విషం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఒక అబద్దాన్ని పదేపదే నిజమని చెప్పడం, పది మందితో చెప్పించడం ద్వారా వాస్తవాన్ని మరుగున పెట్టి జనాన్ని మోసగించడం జె-గ్యాంగ్‌కు వెన్నతో పెట్టిన విద్య. అమరావతి రాజధాని విషయంలో నిన్న సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల విషయంలో కూడా జె-గ్యాంగ్ ఇదే ఫార్ములాను ప్రయోగించి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు ప్రయత్నించింది. రాజధాని విషయంలో నిన్న సుప్రీంకోర్టులో జరిగిన వాదోప వాదాలు, తర్వాత కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు, ఆ తర్వాత జె-గ్యాంగ్ చేస్తున్న ప్రచారం చూసిన తర్వాత ఈ ముఠా చిన్నప్పుడు స్కూలుకెళ్లి అరకొరగా కాకుండా సక్రమంగా చదువుకొని నిజాయితీగా పరీక్షలు రాసి డిగ్రీలు సంపాదించిఉంటే వారికి ఈఖర్మ పట్టేది కాదే మోనని అన్పిస్తోంది. ఈరోజు ఘనతవహించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఒకసారి పరిశీలిద్దాం. "రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వపరంగా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు.. మేము ఏమి అనుకున్నామో.. ఈరోజు సుప్రీం కోర్టు కూడా అదే చెప్పింది". దీనినిబట్టి సజ్జలగారి క్వాలిఫికేషన్ పైన కూడా అనుమానం కలుగుతోంది. కోర్టు తీర్పును లోతుగా పరిశీలించినట్లయితే రాయలసీమలోహైకోర్టు అంటూ జె-గ్యాంగ్ ఆడుతున్ననాటకం బట్టబయలైంది. సుప్రీం కోర్టులో వాదనల సందర్భంగా న్యాయమూర్తి జె. జోసెఫ్ "Where do you want the High Court" (మీకు హైకోర్టు ఎక్కడ కావాలి)అని ప్రభుత్వం తరపు న్యాయవాది వేణుగోపాల్‌ను ప్రశ్నించినపుడు "It ought to be in Amaravati"(అమరావతిలోనే ఉండాలి) అని సమాధానమిచ్చారు. దీనికి అర్థం ఏమిటి సజ్జల గారూ? ఒకపక్క సుప్రీంకోర్టుకు అమరావతిలోనే హైకోర్టు ఉంటుందని చెబుతూ...మరోపక్క జనంవద్దకు వచ్చి రాయలసీమ న్యాయరాజధాని అని తప్పుడు కూతలు కూయడం వెనుక అంతర్యమేమిటి? ఇంకా ఎంత కాలం అమాయక రాయలసీమ ప్రజలను మోసం చేయాలని అనుకుంటున్నారు? అమరావతిలో హైకోర్టు ఏర్పాటు కోసం చాలా ఖర్చుచేశారన్న ధర్మాసనం.. ఇప్పుడు కర్నూలులో పెట్టాలని ఎందుకు ప్రతిపాదిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులను ప్రశ్నించినపుడు "అదంతా ముగిసిపోయింది.. కర్నూలులో పెట్టాలన్న ప్రతిపాదన ఇప్పుడేమీ లేదు" అని మీ ప్రభుత్వ తరపు న్యాయవాది వేణుగోపాల్ చెప్పిన విషయం వాస్తవం కాదా? సుప్రీంకోర్టు నుంచి చీవాట్లు తప్పించుకోవడానికిఅక్కడేమో అమరావతిలోనే హైకోర్టు అని చెప్పి...జనం వద్దకువచ్చి కర్నూలు హైకోర్టు అనిచెప్పడం ప్రజలను మోసగించడం కాదా? ఇంకా ఇలాంటి తప్పుడు మాటలతో ఎంతకాలం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను మోసగిస్తారు? ఒక సారి మీ మాయమాటలకు మోసపోయిన జనం మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నవిషయం సీని యర్ పాత్రికేయుడు కూడాఅయిన మీరు గుర్తిస్తే మంచిది.

### ఇక ఎ2 నోటికి అడ్డూఅదుపే లేదు!

ఇక దేశంలోనే గజదొంగగా పేరొందిన ఎ2 ట్విట్టర్ వేదికగా పెట్టేపోస్టులను పరిశీలిస్తే అబద్దాలు చెప్పడానికి ఆయన నోటికి అడ్డూ,అదుపులేదని మరో మారి స్పష్టమైంది. "హైకోర్టు ఆదేశాలకు వక్రభాష్యం చెప్పే బరితెగింపునకు పాల్పడింది కులమీడియా, సుప్రీం స్టేపైనా ఏడుపులు,పెడబొబ్బలు,ఆక్రందనలు పెడుతోంది పచ్చకుల మీడియా" అంటూ ఎ2 విజయ సాయిరెడ్డి ట్విట్టర్‌లో వ్యాఖ్యానించారు. సుప్రీం ఇచ్చిన ఆదేశాలను ఎ2 ఈవిధంగా అర్థం చేసుకోవడాన్ని పరిశీలించాక ఇలాంటి మిడిమిడి జ్ఞానం సన్నాసిని పద్దుల గుమాస్తాగా పెట్టుకోవడంవల్లే జగన్‌రెడ్డి 16నెలలు చిప్పకూడు తిన్నాడేమోనని అన్పిస్తోంది.సుప్రీం స్టేఇస్తే పచ్చకులమీడియా ఏడుపులు,పెడబొబ్బలు పెట్టింది. నువ్వు స్కూలురోజుల్లో సరిగా చదువుకునే ఉంటే నీకు ఈ కష్టాలు తప్పేవి. సుప్రీం ఏమందో బహిరంగ వేదికపై న్యాయకోవిదుల సమక్షంలో చెప్పడానికి తెలుగుదేశంపార్టీ సిద్ధంగా ఉంది. నువ్వు నిజంగా దొంగవి కాకపోతే మా సవాల్ ను స్వీకరించు సాయిరెడ్డి. ఇదిగో... అమరావతి విషయంలో సుప్రీంకోర్టు అన్నమాటలను మీ ముందుంచుతున్నాం... కాదని చెప్పే దమ్ము నీకు, నీ ఎ1కు ఉందా?

- రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఏర్పడిన హైకోర్టును మార్చాలని ఎలా ప్రకటిస్తారని ధర్మాసనం.. పదే పదే ప్రశ్నించలేదా?
- పార్లమెంటు చేసిన చట్టాన్ని ఏపీ ప్రభుత్వం ఎలా మార్చగలదన్న ధర్మాసనం ప్రశ్నించలేదా?
- విభజన చట్టంలో ది క్యాపిటల్ అనిమాత్రమే ఉంది కదా.. దీనిపై ఏం చెబుతారని ప్రశ్నించలేదా?
- పార్లమెంటులో చేసిన చట్టంలో సవరణ చేసే అధికారం.. రాష్ట్ర ప్రభుత్వానికి లేనప్పుడు అందులో ఉన్న అంశాలను సవరించే అధికారం ఎలా ఉంటుందని ప్రభుత్వాన్ని నిలదీయలేదా?
- భూ సమీకరణలో రైతులకు చట్టబద్ధంగా ఇచ్చిన హామీని ఎలా ఉల్లంఘిస్తారన్న ధర్మాసనం ప్రశ్నించలేదా?
- ప్రభుత్వ హామీని నమ్మి భూములు ఇచ్చిన రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారని సుప్రీం అడగలేదా?
- ఏపీ సీఆర్డీఏ చట్టాన్ని అమలు చేయకపోతే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసినట్లు కాదా ధర్మాసనం ప్రశ్నించలేదా?


విజయసాయి...నీకు ఎలాగూ అక్షరజ్ఞానం తక్కువని తేలిపోయింది కాబట్టి నీదగ్గర ఉన్న పాపపు సొమ్ముతో మంచి లాయర్‌ను పెట్టుకొని ఒకసారి సుప్రీంలో జరిగిన వాదనలు తెలుసుకొని మరోసారి నువ్వు స్పందిస్తే మంచిది. లేకపోతే ఎప్పటిమాదిరిగానే నువ్వు మాకు, 5కోట్ల ఆంధ్రప్రజలకు దొరికిపోవడం ఖాయం.

# తలఎక్కడ పెట్టుకుంటావ్ జగన్‌రెడ్డీ?

## వివేకా కేసు బదిలీపై చంద్రబాబునాయుడు

## కేసు పక్కరాష్ట్రానికి... అబ్బాయి జైలుకి: లోకేష్

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 29: వివేక హత్య కేసు విచారణను తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు సంచలనాత్మక తీర్పు వెలువరించడంపై తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. సొంత బాబాయ్ హత్య కేసువిచారణ పొరుగు రాష్ట్రానికి బదిలీ చేశారు. అది కూడా నువ్వు సీఎంగా ఉండగా... తలెక్కడ పెట్టుకుంటావ్ జగన్‌రెడ్డీ అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా వివేకా కేసును పొరుగు రాష్ట్రానికి తరలించడంపై ట్విట్టర్‌లో స్పందించారు. బాబాయ్ హత్యకేసు పక్క రాష్ట్రానికి... అబ్బాయి చంచల్ గూడా జైలుకి అంటూ సిఎం జగన్‌కు చురకలంటించారు. బాబాయ్‌ని లేపేసి గుండె పోటుగా



చిత్రీకరించి సిబిఐ విచారణకు తరచూ అడ్డుపడుతున్న జె-గ్యాంగ్‌కు జైలు గడియలు దగ్గరపడినట్లే కన్పిస్తున్నారు. సాక్షులను భయభ్రాంతులను చేస్తూ విచారణ అధికారుల మీదే కేసులు పెడుతూ, సొంత బాబయ్ కేసు విచారణ సక్రమంగా జరగకుండా అడ్డుపడుతున్న జె-గ్యాంగ్ అరాచకాలకు చెక్ పెడుతూ మంగళవారం సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు జగన్‌రెడ్డి సర్కార్ కు చెంప పెట్టు లాంటిది.

### వివేకా హత్య కేసు తెలంగాణకు బదిలీ : సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ తెలంగాణకు బదిలీ అయింది. ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. కేసును హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు బదిలీ చేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.ఈ విచారణపై మరణించిన వ్యక్తి కుమార్తె, భార్య అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును కడప న్యాయస్థానం నుంచి హైదరాబాద్ బదిలీ చేస్తున్నట్లు జస్టిస్ ఎం.ఆర్.షా పేర్కొన్నారు.ఈ కేసులో సాక్షులను, నిందితులు బెదిరిస్తున్నారని, కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం నేడు తీర్పు వెల్లడించింది.

## దొంగిలించిన నిధులు ఇవ్వమన్నందుకు...

# సర్పంచులపై జగన్ రెడ్డి పోలీసుల ఉక్కుపాదం!

◆ అలిపిరిలో బలవంతంగా అరెస్టుచేసిన ఖాకీలు ◆ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ చిత్రహింసలు

◆ డిమాండ్ల సాధించేవరకు పోరాడి తీరుతాం ◆ పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్




**తిరుపతి (చైతన్యరథం), నవంబర్ 29:** పంచాయితీల ఖాతాలనుంచి ప్రభుత్వం దొంగిలించిన నిధులను వెంటనే జమచేయాలని డిమాండ్ చేస్తూ... ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సర్పంచ్ శంఖారావం పేరుతో మంగళవారం తిరుపతిలో చేపట్టిన నిరసన ప్రదర్శనపై జగన్‌రెడ్డి పోలీసులు ఉక్కుపాదం మోపారు. చాంబర్ పిలుపునందుకున్న వందలాది సర్పంచులు అలిపిరి శ్రీవారి పాదాల చెంత నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్లేందుకు సిద్ధం కాగా, పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. పంచాయితీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచ్‌ల సంఘం నేత వానపల్లి లక్ష్మిలను వందలాది పోలీసులు చుట్టుముట్టి బలవంతంగా అరెస్టుచేసి అలిపిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులపై సర్పంచ్‌ల నుంచి నిరసనలు వెల్లువెత్తడంతో అలిపిరి స్టేషన్ నుంచి రాజేంద్రప్రసాద్, లక్ష్మిలతో పాటు వందలాదిమంది సర్పంచులను పోలీస్‌వ్యాన్‌లో ఎక్కించి తిరుపతి పరిసరాల్లోని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారు. ఉదయం 9గంటలకు తిరుపతి నుండి తిరుమల వెళ్ళే మెట్ల మార్గం వద్ద గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావం పేరుతో శాంతియుతంగానే నిరసన ప్రారంభించగానే నాలుగడుగులు వేయకముందే రాజేంద్రప్రసాద్, ఇతర నాయకులపై వందలాది మంది పోలీసులు చుట్టుముట్టి బలవంతంగా పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ... సర్పంచ్‌లకు జరుగుతున్న అన్యాయం గురించి తిరుమల నుంచే పాదయాత్రగా వెళ్లి ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించగా, ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించిందన్నారు. సర్పంచ్‌లకు నిధులు,విధులు, అధికారాలు, కేంద్రం ఇస్తున్న నిధుల కోసం డిమాండ్ చేస్తూ ఇక్కడి నుంచే పాదయాత్ర చేసేందుకు నిర్ణయించామన్నారు. సర్పంచ్‌లు తిరుపతి రాకుండా పోలీసులు అన్ని జిల్లాల్లో ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం పంపిన రూ.8,666 కోట్ల పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిందని ఆరోపించారు.

## సర్పంచుల ప్రధాన డిమాండ్లు:

1). సర్పంచుల నిధులు, విధులు, అధికారాల సాధన. కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 12,918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ.8660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో జమచేయాలి.

2). గ్రామ సచివాలయాలను సర్పంచుల అధీనంలోకి తీసుకురావాలి.

3). సర్పంచులు,ఎంపీటీసీలకు రూ.15వేలు, ఎంపిపిలు, జడ్పిటిసిలకు రూ.30,000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలి.

4). నరేగా నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలి.

5). పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి.

మొత్తం 12డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించే వరకు వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు. తమ డిమాండ్ల సాధన కోసం శ్రీవారి ఆశీస్సులు కోసం వెళ్తున్న తమను బలవంతంగా అరెస్టు చేయడం దారుణమని రాజేంద్రప్రసాద్, లక్ష్మి పేర్కొన్నారు. శంఖారావంలో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి 26 జిల్లాలకు చెందిన సర్పంచులు పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా తిరుపతికి తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలరావు, బిర్రు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులు యాదవ్(కర్నూలు జిల్లా), సింగంశెట్టి సుబ్బరామయ్య (తిరుపతి జిల్లా), వసంతకుమార్(కృష్ణాజిల్లా), అనేపు రామకృష్ణ నాయుడు, గుండు శంకర్రావు (శ్రీకాకుళం జిల్లా), సోమునాయుడు(విజయనగరం జిల్లా), బెజ వాడ శ్రీరామ్‌మూర్తి, రావేళ్ల సుధాకర్, పగడాల రమేష్ (ప్రకాశం జిల్లా), జె.కొండయ్య, కె.మునిరెడ్డి(కడప) సావిత్రి, ప్రభాత్(తూర్పుగోదావరి జిల్లా), చుక్క ధనుంజయ్ యాదవ్, కోక ప్రకాష్ నాయుడు(చిత్తూరు జిల్లా), వానపల్లి ముత్యాలరావు (విశాఖ జిల్లా ), ఎరుక నాయుడు (అనకాపల్లి జిల్లా), బొర్రా నాగరాజు (అల్లూరి సీతారామరాజు జిల్లా), కడలి గోపాలరావు (పశ్చిమ గోదావరి జిల్లా), పోతుల అన్నవరం (పశ్చిమగోదావరి జిల్లా), రంగయ్య, దేగల కృష్ణమూర్తి (అనంతపురం జిల్లా), గోగినేని వసుధ, మానం విజేత (గుంటూరు జిల్లా), రావి పాటి సంధ్య, ఎలవర్తి లక్ష్మి , నాగేందర్ రెడ్డి, శివకుమార్ (నెల్లూరు జిల్లా), మరియు జిల్లా,రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులు, పంచాయతి రాజ్ ఛాంబర్ నాయకులు పాల్గొన్నారు.






# టిడిపి సీనియర్ నేత మనోజ్ హఠాన్మరణం

## భౌతికకాయాన్ని సందర్శించిన లోకేష్ ◆ చంద్రబాబు, అచ్చెన్న సహా పార్టీ ప్రముఖుల సంతాపం





మంగళగిరి(చైతన్యరథం), నవంబర్ 29: ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత దండమూడి మనోజ్(53) తాడేపల్లి మండలం చిర్రావూరుకు చెందిన నేత. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న మనోజ్ ఈరోజు క్యాన్సర్‌తో మరణించారు. బుధవారం ఉదయం 9గంటలకు అంత్యక్రియలు జరుగుతాయి. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నక్కా ఆనంద్‌బాబు, శాసనమండలి సభ్యులు పర్చూరి అశోక్‌బాబు, బచ్చుల అర్జునుడు, శాసనసభ్యుడు గద్దే రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ గద్దే అనూరాధ, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి, గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్, రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు, టిడిపి స్టేట్ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రబాబు, లింగంనేని శివరాంప్రసాద్, టిడిఎల్ పి ఇన్‌చార్జి సురేష్, హెచ్ఆర్‌డి మెంబర్ రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు కొమ్మారెడ్డి కిరణ్, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు జంగాల సాంబశివరావు, షేక్ కాలేషా, అమరా సుబ్బారావు, అర్వపల్లి శ్రీనివాసరావు తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

### మనోజ్ మృతి కలచివేసింది: చంద్రబాబు

గుంటూరుజిల్లా తెలుగుదేశం పార్టీనేత దండమూడి మనోజ్ మరణం కలచివేసిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ ఉత్సాహంగా పాల్గొనే మనోజ్ మరణం పార్టీకి తీరని లోటని అంటూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### దిగ్భ్రాంతికి గురిచేసింది: లోకేష్

ఆత్మీయ మిత్రుడు, గుంటూరు జిల్లా టిడిపి నాయకులు దండమూడి మనోజ్ అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని యువనేత నారా లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించే మనోజ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు తెలిపారు.

### అచ్చెన్న సంతాపం

తెలుగుదేశంపార్టీ నాయకులు దండమూడి మనోజ్ మృతి బాధాకరమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మనోజ్ పార్టీ పటిష్టతకు కృషి చేసేవారని అంటూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# జగన్‌రెడ్డి పాలనలో దగాపడిన సర్పంచులు

## సర్పంచుల అరెస్టును ఖండించిన అచ్చెన్నాయుడు

అమరావతి, నవంబరు 29(చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో గ్రామ సర్పంచులు దగాపడ్డారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి జగన్ సర్కార్ మంగళంపాడిందని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన మండిపడ్డారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా అభివృద్ధి నిధులను విడుదల చేయలదని విమర్శించారు.అంతేగాకుండా,కేంద్రప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 14, 15 ఆర్థిక సంఘం నుంచి విడుదలైన రూ.8,608 కోట్లను ప్రభుత్వం దారిమళ్లించి సర్పంచులు,పంచాయతీల నోట్లో మట్టికొట్టిందని మండిపడ్డారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,918 పంచాయతీ సర్పంచులు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను ఉక్కుపాదంతో అణగదొక్కుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.అలిపిరి నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టి,తమ సమస్యలను వెంకన్నస్వామికి చెప్పుకునేందుకు బయల్దేరిన సర్పంచులను, సర్పంచుల సంఘం నేతలను పోలీసులు నిర్బంధించడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అరెస్టు చేసిన సంఘం నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పంచాయతీల నుంచి లాక్కున్న నిధులను వెంటనే తిరిగి ఇవ్వాలని అచ్చెన్నాయుడు కోరారు.



### దండమూడి మనోజ్ మృతికి సంతాపం


తెలుగుదేశంపార్టీనాయకులు దండమూడి మనోజ్ మృతి బాధాకరమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ పటిష్టతకు కృషి చేసేవారని కొనియాడారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తల్లీ,కొడుకుల ఆత్మహత్యాయత్నానికి కారకులను కఠినంగా శిక్షించాలి!

### డిజిపికి టిడిపి అధినేత చంద్రబాబులేఖ

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 29: తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం, బలభద్ర పురం గ్రామంలో తల్లీ కొడుకుల ఆత్మహత్యాయత్నానికి సం బంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయు డు డిమాండ్‌చేశారు.

ఈమేరకు డిజిపికి చంద్రబాబునాయుడు బుధ వారం ఒక లేఖ రాశారు. 40 ఏళ్లుగా ఉంటున్న ఇంటి స్థలాన్ని ఖాళీ చేయించడంతో బాధితులు కోటి పల్లి కామాక్షి,కుమారుడు మురళీకృష్ణ ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. డీజీపికి రాసిన లేఖ సారాం శం ఇలా ఉంది. బలభద్రపురం గ్రామంలోని తోట పేటలో 40 ఏళ్ల నుంచి 2 సెంట్ల స్థలంలో కామాక్షి, ఆమె కుమారుడు మురళీకృష్ణ నివాసం ఉం టున్నారు. నిబంధనల మేరకు ఇంటి పన్ను, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నారు. వీరి ఇంటికి పక్కనే ఉన్న 48 సెంట్ల భూమిని వైఎస్ఆర్‌సీపీ నేత కిలపర్తి వీర్రాజు ఆక్రమిం



చి లేఅవుట్‌ను ప్రారంభించారు.

తన లేఅవుట్ కోసం వీర్రాజు స్థానిక అధికారు లతో కుట్రచేసి తల్లి, కొడు కులను వారి భూమి నుండి గెంటేశారు. వైఎస్ఆర్‌సిపి స్థానిక నాయకులు బాదిరెడ్డి అప్పారావు, యామన దుర్గారావు, బాదిరెడ్డి భీమన్న, కిలపర్తి వీర్రాజులు బాధితులు నివసిస్తున్న స్థలాన్ని ఖాళీ చేయకుంటే తీవ్ర పరిణామాలుం టాయని తల్లీకొడుకులను బెదిరించా రు. అధికారుల అండతో బాధితుల ఇంటి స్థలాన్ని ఖాళీ చేయించారు. నోటీసు కూడా ఇవ్వకుండా అర్ధరాత్రివారి భూమిని స్వాధీనం చేసుకు న్నారు. నిస్సహాయ స్థితిలో తల్లీకొడుకులు విషం సేవించారు. తమ ఆత్మహత్యకు కారణం ఎవరో సెల్ఫీ వీడియో ద్వారా వివరించారు. ఈ ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కామాక్షి మృతి చెందగా... మురళీ కృష్ణ వైద్యం పొందుతున్నారు. ఘటన జరిగి ఇప్పటికే 15 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు కారకులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. కామాక్షి ఆత్మహత్యకు కారణం అయిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.

# సర్పంచులపై సర్పంలా బుసకొడుతున్న జగన్ పతనం తప్పదు!

- పంచాయితీల నిధులు మింగేసి ఉక్కుపాదం మోపుపాదమా?
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 29: తమ పంచాయతీల విధులు, నిధులు మింగేసిన సర్కారు తీరుపై శాంతియుతంగా సర్పంచులు నిరసన తెలిపే కార్యక్రమాన్ని పోలీసు బలగాలతో భగ్నం చేయడం జగన్ రెడ్డి సర్కారు నియంతృత్వ ధోరణికి అద్దం పడుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో గురువా రం ప్రారంభించిన గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావం కార్యక్రమానికి హాజరు కాకుండా చాలా మంది సర్పంచులను ఎక్కడికక్కడే నిర్బంధిం చారని, మరికొందరిని అరెస్టు చేశారని తెలిపారు. తిరుపతిలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షు డు వైవీబీ రాజేంద్రప్రసాద్?, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి ఇతర నేతలని అరెస్టు చేయడాన్ని లోకేష్ ఖండించారు. ఏపీ సర్కారు ఖజానాకి మళ్లించిన రూ.8660 కోట్ల ఆర్థిక సంఘం నిధులు తిరిగి సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో జమ చేయాలని, గ్రామ సచివాలయాలను సర్పంచు ల అధీనంలోకి తీసుకురావాలని, సర్పంచులు-ఎంపీ టీసీ లకు రూ.15వేలు, ఎంపీపీలు-జడ్పిటిసిలకు రూ.30000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, నరేగా నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వా లని, పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్లు సాధనకి తలపెట్టిన సర్పంచుల శంఖారావాన్ని ఉక్కుపాదంతో అణిచివేసిన సర్కారు పతనం తప్పదని హెచ్చరించారు. నిధులు, హక్కుల కోసం పార్టీలకు అతీతంగా సర్పంచుల సంఘం, పంచాయతీ ఛాంబర్ చేస్తున్న న్యాయమైన పోరాటానికి తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని పేర్కొన్నారు.

# సర్పంచ్‌ల పోరాటంలో తప్పేముంది?

### టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

మంగళగిరి(చైతన్యరథం), నవంబర్ 29: గ్రామా ల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా రాష్ట్రం నలు మూలల నుంచి తిరుపతి వెళ్లి సర్పంచ్‌లు ఐక్యంగా పోరాటం చేయడంలో తప్పేముందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. అలిపిరి నుంచి తిరుమల వరకు వెళ్లే మెట్ల మార్గంలో నడుచుకుంటూవెళ్లి స్వామివారి ఆశీస్సులు తీసుకోవా లనుకున్న సర్పంచులను పోలీసులు అరెస్టు చేయడా న్ని అధినేత తీవ్రంగా ఖండించారు.

గ్రామాల అభివృద్ధి గురించి జగన్‌రెడ్డి పట్టించు కోకపోగా, పంచాయి తీలకు చెందిన రూ.8,660కోట్ల నిధులను దారి మళ్లించబట్టే సర్పంచులంతా రోడ్డెక్కా రని తెలిపారు. ప్రజల అభివృద్ధిని కోరుకుంటున్న సర్పంచుల పోరా టానికి పూర్తి మద్దతు తెలిపారు. సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.



# చంద్రబాబు పర్యటనను వైసీపీ నేతలు అడ్డుకునే యత్నం

### పటిష్టమైన భద్రత కల్పించాలని డీజీపీకి వర్ల రామయ్య లేఖ

అమరావతి, నవంబరు 29(చైతన్యరథం):తెలు గుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి పశ్చి మగోదావరి జిల్లా, తూర్పు గోదావరి జిల్లాల పర్య టనను వైసీపీ నేతలు అడ్డుకునేయత్నం చేస్తున్నా రని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. జెడ్ ప్లస్ కేటగిరి రక్షణ వలయం లో ఉన్న ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు పర్య టనను భగ్నం చేయాలని వైసీపీ నాయకులు కుట్ర లు చేస్తున్నారని మంగళవారం ఆయన డీజీపీకి లేఖలో ఫిర్యాదుచేశారు. చంద్రబాబుకు పటిష్టమైన భద్రత కల్పించాలని కోరారు. పర్యటనలో హింస ను ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమదృష్టికి వచ్చినట్లు తెలిపారు. పర్యటనకు ఏలూరు పోలీసు సూపరింటెండెంట్,ఇతర సంబంధిత పోలీసు అధి కారుల నుంచి అనుమతి తీసుకున్నట్లు వివరించా రు. చంద్రబాబు పర్యటన మార్గంలో టీడీపీ జెండా లు,పోస్టర్లు కనిపించకుండా వైసీపీ బ్యానర్లు, ఫ్లెక్సీ లతో నింపివేసినట్లు తెలిపారు. చంద్రబాబునాయు డు పర్యటనకు వైసీపీ మద్దతుదారులు, సంఘ విద్రోహుల నుంచి అంత రాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బాబాయ్ హంతకులను కాపాడాలన్న జగన్ ప్రయత్నాలు బట్టబయలు

- సుప్రీంకోర్టు తీర్పుతో తేటతెల్లం
- సీఎం హత్యలుచేసేవారి పక్షాన నిలిస్తే, రాష్ట్రాన్ని రక్షించేది ఎవరు?
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు జగన్ రెడ్డి ప్రభుత్వానికి గొడ్డలిపెట్టు
- జగన్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హతలేదు
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

అమరావతి, నవంబరు 29(చైతన్యరథం): బాబాయ్‌ని హత్యచేసినవారిని కాపాడటానికి అధికారబలంతో, జగన్‌రెడ్డిచేసిన ప్రయత్నాలన్నీ సుప్రీంకోర్టు తీర్పుతో బట్టబయలు అయ్యాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు చెప్పారు. హత్యకేసులో పిటిషన్ దారుల ప్రాథమిక హక్కుల్ని కాపాడలేని ముఖ్యమంత్రి,రాష్ట్రప్రజల హక్కులను ఏం కాపాడ తాడని నిలదీశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా బాబాయ్ గొడ్డలిపోటు వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు జగన్ రెడ్డికి, ఆయన ప్రభుత్వానికి గొడ్డలిపెట్టులాంటివి. బాబాయ్ హత్యకేసు నిందితులను ఇప్పటికీ పట్టుకోలేకపోవడం ముమ్మాటికీ జగన్‌రెడ్డి అసమర్థత, వైఫల్యమే. వివేక హత్యకేసు విచారణ తెలంగాణకు బదిలీకావడం జగన్‌రెడ్డికి, ఆయన ప్రభుత్వానికి సిగ్గుచేటు. బాబాయ్ హత్యను జగన్‌రెడ్డి తన స్వప్రయోజనాల కోసం రాజకీయంగా వాడుకున్నాడని ఆయనకుటుంబమే చెబుతోంది. వివేక హత్యకేసు విషయంలో తన చెల్లి షర్మిల వ్యాఖ్యలపై జగన్ ఏం సమాధానం చెబుతాడు? వివేకమర్డర్ కేసులో జగన్‌రెడ్డి పూర్తిప్రమేయం,పాత్ర జగన్‌రెడ్డి కుటుంబానిదేనని తాము తొలి నుంచీ చెబుతూనేఉన్నాం. "న్యాయం జరుగుగుతుందని ప్రచారంచేయడం కాదు, న్యాయం జరిగినట్లు కనబడాలి"అన్న అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు ముమ్మాటికీ జగన్‌రెడ్డికి, ఆయ న ప్రభుత్వానికి గొడ్డలిపెట్టు లాంటివే. హత్యకేసు విచారణలో సాక్ష్యాలు, ఆధారాల ధ్వంసం జరిగిందని కూడా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆధారాలు రూపుమాపింది ఎవరో ముఖ్యమంత్రికి తెలియదా? తన తండ్రి హత్యకేసు విచారణలో నిందితులు అరెస్ట్ కాకుండా జగన్‌రెడ్డి ప్యాలెస్ నుంచి మద్దతు లభిస్తున్నందునే తీవ్ర జాప్యం జరుగుతోందని వివేక కుమార్తె వై.ఎస్. సునీతగతంలో కోర్టును ఆశ్రయించారు. దాంతో ఆమెను, ఆమె భర్తను కూడా భయపెట్టి, దారికి తెచ్చుకోవాలని జగన్‌రెడ్డి అండ్ కో ప్రయత్నించింది.

## వివేకాను బలిగొన్న కడప ఎంపీ సీటు వివాదం

కడప ఎంపీ సీటు విషయంలో తలెత్తిన వివాదమే వివేక హత్యకు కారణం. ఎంపీ సీటు తనకో, షర్మిలకో, విజయమ్మకో ఇవ్వాలని, ఇతరులకు ఇవ్వొద్దని వివేక గతంలో గట్టిగా జగన్‌రెడ్డిని కోరాడు. ఎంపీ సీటు వేరే వారికి ఇస్తే ఊరుకునేదిలేదని వివేక తెగేసి చెప్పడంవల్లే ఆయన్ని హత్య చేశారని సీబీఐ కూడా తన ఛార్జ్ షీట్ లో పేర్కొంది. 2015 మార్చి 15న



వివేక హత్య జరిగితే నేటికీ ముఖ్యమంత్రి స్థానంలో ఉండి జగన్‌రెడ్డి నిందితుల్ని ఎందుకు పట్టుకోలేకపోయాడు? ఎవరైతే హత్యచేయించారో వారే ముందు వివేకా మరణించిన ప్రదేశానికి వెళ్లారు. ఎంపీ అవినాశ్‌రెడ్డి తన తండ్రి కలిసి హాస్పటల్ నుంచి కాంపౌండర్‌ను పిలిచి, రక్తపు మరకలు తుడిచేయించి, గాయాలకు కుట్లువేసి, కట్లు కట్టించారని సుప్రీం అభిప్రాయపడింది. ప్రాథమిక హక్కుల్ని పరిగణనలోకి తీసుకునే కేసు విచారణను ఇతర రాష్ట్రానికి బదిలీచేస్తున్నట్లు న్యాయస్థానం అభిప్రాయపడింది. వివేక హత్యకేసు విచారణలో పిటిషన్ దారులకు ఏపీలో ప్రాథమిక హక్కులు లేవని తేల్చింది. చెల్లి, తల్లి, బాబాయ్ కూతురికే ప్రాథమిక హక్కులు కల్పించలేని జగన్‌రెడ్డి పాలనలో సామాన్య ప్రజలకు ఉంటాయా? అధికారంలోకి వచ్చింది మొదలు, ప్రతిపక్షాలు, ప్రశ్నించేవారు, మీడియా వారిపై దాడులు చేయడం, చంపించడమే జగన్‌రెడ్డి అజెండాగా మారింది. వివేక హత్యకేసు విచారణలో ముగ్గురు సాక్షులను ఇప్పటికే లేపేశారు. తన ప్రాణాలకు రక్షణకల్పించండి మహాప్రభో అంటూ హత్య కేసులో అప్రూవర్ అయిన దస్తగిరి వాపోయాడు. గతంలో పరిటాల రవి హత్యకేసు విచారణలో ఆధారాలు, సాక్షులను ధ్వంసం చేసినట్టే, వివేక హత్యకేసులో కూడా జగన్‌రెడ్డి, అతని కుటుంబం సాక్ష్యాలు, సాక్షులు లేకుండా చేయడానికి ప్రయత్నించింది.

## జగన్‌రెడ్డి అండలేకుంటే అవినాశ్‌రెడ్డి ఎప్పుడో జైలు కెళ్లేవాడు

బాబాయ్ హత్యకేసులో ఆధారాలు, సాక్ష్యాలు రూపుమాపిన అవినాశ్‌రెడ్డి, అతని బ్యాచ్‌ను కాపాడుతున్న జగన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే హక్కులేదు. గొడ్డలిపోటుని గుండెపోటుగా ప్రజల్నినమ్మించిన జగన్ అండ్ కో, సీబీఐ అధికారులపై కూడా బెదిరింపులకు పాల్పడి, కేసు విచారణను అడ్డుకుంది. తెలంగాణ సీబీఐ కోర్టులో కొద్దిరోజుల్లోనే వివేక హత్యకేసు విచారణ మొదలవుతుంది. విచారణలో ప్రధాన నిందితుడైన అవినాశ్‌రెడ్డిని తప్పించడం ఎవరివల్లా కాదు. వివేక హత్యకేసులో అవినాశ్‌రెడ్డి పాత్రను, అతని ప్రమేయాన్ని అతనిఫోన్ సిగ్నల్స్ ఆధారంగానే సీబీఐ రూఢీ చేసింది. జగన్మోహన్‌రెడ్డి, ఇన్నాళ్లూ అవినాశ్‌రెడ్డికి, అతని బృందానికి అండగాలేకుంటే, వారంతా ఎప్పుడో జైల్ ఊచలు లెక్కపెట్టేవారు. వివేక హత్యకేసులో జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వమే సాక్ష్యాలు, సాక్షులను ధ్వంసం చేసిందని, సీబీఐ అధికారి రాం సింగ్‌ను స్థానిక పోలీస్‌శాఖ కేసులతో భయపెట్టిందని డాక్టర్ వై.ఎస్.సునీత ఆధారాలతోసహా, న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆమెఇచ్చిన సాక్ష్యాలను పరిశీలించాకే సుప్రీంకోర్టు వివేక హత్యకేసు విచారణను వేరేరాష్ట్రానికి బదిలీచేసింది. హత్యలు చేసినవారి పక్షాన ముఖ్యమంత్రే నిలిస్తే, రాష్ట్రప్రజలకు ఎలా న్యాయం జరుగుతుంది?

## అమరావతిపై సుప్రీంతీర్పు తెలుసుకోకుండానే వైసీపీ నేతల శునకానందం

రాజధాని అమరావతిపై గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులోని కొన్ని అంశాలపై మాత్రమే సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ప్రభుత్వ న్యాయవాదులు తమ ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు పెట్టడంలేదని సుప్రీంకోర్టుకు చెప్పారు. వారుఅలా ఎందుకు చెప్పారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ప్రభుత్వ న్యాయవాదులు అలా చెబుతుంటే, ప్రభుత్వం కర్నూల్లో హైకోర్టు పెడుతున్నట్లు నాటకాలు ఆడుతూ, ప్రజల మధ్య విద్వేషాలు రాజేస్తోంది.

## కావాలనే కర్నూల్లో చంద్రబాబుపైకి గూండాలను ఉసిగొల్పారు

కర్నూలు వెళ్లిన ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడి పైకి కావాలనే ప్రభుత్వం రౌడీలు, గూండాలను ఉసి గొల్పి విధ్వంస రాజకీయాలకు పాల్పడటానికి ప్రయ త్నించింది. కర్నూల్లో హైకోర్టు ఏర్పాటు విషయంలో, సుప్రీంలో ప్రభుత్వ న్యాయవాదులు చెప్పిన సమాధానమే అందుకు నిదర్శనం. కర్నూలులో హైకోర్టు పెట్టే ఆలోచనే తమకులేదని సుప్రీం కోర్టులో చెప్పడం ఎలాంటి నీచరాజకీయమో ఇప్పటికైనా సీమ ప్రజలు ఆలోచించాలి. హైకోర్టు పేరుతో సీమ ప్రజల్ని,విశాఖలో రాజధానిపేరుతో ఉత్తరాంధ్ర ప్రజల్ని ప్రభుత్వం కావాలనే రెచ్చగొడుతోందని చెప్పడానికి సుప్రీంకోర్టు వ్యాఖ్యలే నిదర్శనం. సుప్రీం కోర్టు రాజధానిపై చేసిన వ్యాఖ్యలతో వైసీపీ నేతలు, మంత్రులు పూర్తి వివరాలు తెలుసుకోకుండానే శునకానందం పొందారు.

సుప్రీంకోర్టు తీర్పు తాలూకా అంశాలు బయటకు రాకుండానే, ప్రభుత్వ న్యాయవాదుల వ్యాఖ్యలు తెలియకుండానే, జగన్‌రెడ్డి అండ్ కో ప్రజల్ని రెచ్చగొట్టేలా వికృతానందానికి తెరలేపారు. రాజధాని పేరుతో విశాఖను, అక్కడిభూములు, విలువైన సంపదను జగన్ అండ్ కో దోచేశారు. ఏ2 సారథ్యంలోని భూమాఫియా ఆఖరికి వృద్ధాశ్రమాలు, సేవాసంస్థలు, కొండలు, గుట్టలు, సహజవనరుల్ని కూడా వదల్లేదు.వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రాష్ట్ర వ్యాప్తంగా పాలనపేరుతో దోపిడీ పంథాను కొనసాగిస్తోంది. రాష్ట్రాన్ని, ప్రజల్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం దారుణంగా దోచుకుంటోందని బొండా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై వక్రభాష్యాలు చెబుతున్న జగన్ అండ్ కో

- అమరావతికి భూములిచ్చిన రైతుల పక్షానే న్యాయం
- అమరావతి, పోలవరం నిర్మాణాలపై విషప్రచారం
- వైసీపీ నేతల ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట
- రాజధాని భూములు ధారాదత్తంచేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం
- స్పష్టమైన తీర్పిచ్చినా జగన్ & కో రెండు నాల్కల ధోరణి
- శాసన సభ మాజీ సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్



అమరావతి, నవంబరు 29(చైతన్యరథం): అమరావతికి భూములిచ్చిన రైతుల పక్షానే న్యాయం, ధర్మం నిలిచాయని టీడీపీ సీనియర్‌నేత, మాజీశాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... భూములిచ్చిన రైతులను అధికారమదంతో రోడ్డున పడేసి, చిత్రహింసలకు గురిచేస్తూ పైశాచికానందం పొందుతున్న జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు తీర్పు కట్టడిచేసింది. వైసీపీ నేతలు రెండునాల్కల ధోరణితో నీతిమాలిన రాజకీయాలుచేస్తున్నారు.సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డి, వైసీపీ నేతల ఆశలపై నీళ్లుచల్లింది. మూడున్నరేళ్లపాలనలో రాజధాని నిర్మాణానికి జగన్‌రెడ్డి చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. రాష్ట్రాభివృద్ధికి అతికీలకమైన అమరావతి, పోలవరం నిర్మాణాలను జగన్‌రెడ్డి ప్రభుత్వం వివాదాల్లోకి నెట్టింది.సాఫీగా సాగుతున్న అమరావతి నిర్మాణ పనుల్ని గందరగోళంలోకి నెట్టి, ప్రజల మధ్య విద్వేషాలురాజేసి,జగన్‌రెడ్డి చలికాచు కుంటున్నాడు. దేశంలో రాజధానిలేని రాష్ట్రంగా ఏపీని నిలిపిన ఘనత జగన్‌రెడ్డికే దక్కింది. రాజధాని మార్పుపై ప్రభుత్వంచేసిన చట్టాన్ని హైకోర్టు కొట్టేసింది. దానిపై చేయాల్సినంత కాలయాపన చేసి తీరుబడిగా జగన్ సర్కార్ హైకోర్టు ని ఆశ్రయించింది. అమరావతిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వక్రభాష్యాలు చెప్పడం జగన్ రెడ్డి అండ్ కో కే చెల్లింది. కోర్టుల్ని మేనేజ్ చేయగలమన్న వైసీపీ నేతల ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. రాజధానిపై సుప్రీంకోర్టులో తమకు అనుకూలంగా తీర్పువస్తుందన్న అత్యుత్సాహంతో ముందే సంబరాలకు సిద్ధమైన వైసీపీ నేతల ఆశలపై అత్యున్నత న్యాయస్థానం తీర్పు నీళ్లుచల్లింది. సుప్రీం తీర్పుతోనైనా అమరావతికి సంబంధించి మంత్రులు, వైసీపీ నేతలు వక్రభాష్యాలు చెప్పకుండా వాస్తవాలు మాట్లాడాలని సూచిస్తున్నాం.

రాజధాని భూముల్ని ధారాదత్తం చేయడం, తనఖా పెట్టే అధికారం జగన్ ప్రభుత్వానికిలేదని స్పష్టంచేసిన సుప్రీం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాన్ని మార్చే అధికారం, హక్కు ఏపీ ప్రభుత్వానికి లేదన్న హైకోర్ట్ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు స్టే విధించలేదని వైసీపీ నేతలు గ్రహించాలి. రాజధాని నిర్మాణానికి రైతులిచ్చిన భూముల్ని ఇతరులకు ధారాధత్తంచేసి, తనఖాపెట్టే అధికారం కూడా ఏపీ ప్రభుత్వానికి లేదని సుప్రీం తేల్చింది. ప్రజలకు తప్పుడుసంకేతాలు పంపేందుకు ప్రభుత్వం, వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. రాజధానిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వైసీపీనేతలు చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితం,అసంబద్ధమైనవి.ప్రభుత్వం తీసేసిన తహసీల్దార్ సజ్జల టీడీపీకి మొట్టికాయని, అంబటి రాంబాబు వికేంద్రీకరణకు మద్దతని, మూడు రాజధానులపై ముందుకెళ్తామని బొత్స అనడం సిగ్గుచేటు. సుప్రీంకోర్టులో వాదనలు పూర్తికాకుండానే వారికి అనుకూలంగా కావాలనే విషప్రచారానికి పాల్పడ్డారు. ప్రభుత్వంలోనివారే సుప్రీంకోర్టు తీర్పుకి వక్రభాష్యాలు చెప్పడం ప్రజల్ని తప్పుదోవ పట్టించడమే. రాజధాని మార్పును సమర్థిస్తున్నట్లు సుప్రీంకోర్టు ఎక్కడా చెప్పలేదు. అమరావతిలోనే హైకోర్టు కొనసాగుతుందని ప్రభుత్వ న్యాయవాదులే స్పష్టంగా సుప్రీం కోర్టుకి చెప్పారు. ఇరుపక్షాలన్యాయవాదుల్ని న్యాయమూర్తులు ప్రశ్నించిన విధానం, వారు చెప్పిన సమాధానాలపై ప్రభుత్వ పెద్దలు ఆలోచించుకోవాలి. సహజన్యాయం, సామాజిక ధర్మం, రాజ్యాంగపరమైన హక్కులు భూములిచ్చిన రైతులకే ఉన్నాయని సుప్రీం చెప్పడం నిర్వివాదాంశం.

## ముఖ్యమంత్రి ఎక్కడున్నా ప్రజలకు ఒరిగేదేంలేదు

ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి విశాఖలో కూర్చున్నా, ఇడుపులపాయంలో కూర్చున్నా రాష్ట్రానికి, ప్రజలకు ఒరిగేదేంలేదు. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో ఉండి ఆయన చేస్తున్న పాలన ప్రజలకు ఎంతగా ఉపయోగపడుతోందో చూస్తున్నాంకదా!భూములిచ్చిన రైతుల త్యాగాలు,వారు పడుతున్నబాధలు వైసీపీ ప్రభుత్వాన్ని శిక్షించే తీరుతాయి. పోలీస్ బలంతో, అధికారమదంతో ప్రభుత్వం రాజధాని రైతులపై అరాచకానికి పాల్పడుతోంది. ప్రాంతాలకు అతీతంగా పరిపాలన చేయాల్సిన ప్రభుత్వమే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం దురదృష్టకరమేకాదు, నీచాతినీచం కూడా.

## కర్నూల్లో చంద్రబాబుని అడ్డుకుంది ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదమే

మేధావుల ముసుగులో కొందరు అల్లరిమూకలు కర్నూల్లో చంద్రబాబుని అడ్డుకోవడం ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదమే. ఊసరవెల్లి కంటే దారుణంగా రంగులు మారుస్తూ, ప్రజల్ని రెచ్చగొట్టేలా నీతిమాలిన చర్యలకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి అండ్‌కో తక్షణమే రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. న్యాయస్థానాల్లో ప్రభుత్వ న్యాయవాదుల వ్యాఖ్యలకు, ప్రజల మధ్య ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలకు ఏమాత్రం పొంతన ఉండటంలేదు. న్యాయమూర్తుల ముందు ఒకటి చెప్పడం, బయటకు వచ్చాక మరోటి మాట్లాడటం, వారేమి చెప్పారనే ఇంగితంలేకుండా ప్రభుత్వం వ్యవహరించడం చూస్తున్నాం. రాయలసీమ ప్రాంతంలో ప్రభుత్వంత రుఫున వకాల్తా పుచ్చుకొని హైకోర్టు ఏర్పాటు పేరుతో రాజకీయాలు చేసిన మేధావులు సుప్రీంకోర్టు తీర్పుపై ఏమని సమాధానం చెబుతారు?

## పదవి కోసం తండ్రిబాటలో ప్రజల మధ్య విద్వేషాలు రేపుతున్న జగన్‌రెడ్డి

ఉమ్మడి రాష్ట్రంలో గతంలో కొందరు నేతలు పదవుల కోసం చేయకూడని దుర్మార్గాలు చేశారు. మర్రి చెన్నారెడ్డి హయాంలో హైదరాబాద్‌లో మతకల్లోలాలు రేపడం,టీడీపీ ప్రభుత్వంలో రాయలసీమ ఉద్యమాలు చేయడాన్ని చూశాం. రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి తెరలేపింది తన స్వార్థంకోసం కాదా? ఆయన వారసుడైన జగన్‌రెడ్డి, గతంలో జరిగినవాటిని మించి, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, ఆ చలిమంటల్లో చలికాచుకుంటున్నాడు. జగన్‌రెడ్డి సాగిస్తున్న దుర్మార్గ, దురాగత రాజకీయాల్ని ప్రజలు అంతంచేసే రోజు దగ్గర్లోనే ఉంది. రాజధాని ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వని ప్రభుత్వం కోర్టుల్లో కేసుల వాదనలకు మాత్రం న్యాయవాదులకు కోట్లు దుర్వినియోగం చేస్తోంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు అమరావతిపై విషం చిమ్ముతూనే ఉంది. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడానికి చేయని ప్రయత్నం లేదు. జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండి రాజధానిపై చేసిన ఆరోపణలను ముఖ్యమంత్రి అయ్యాక నిరూపించలేక భంగపడ్డాడు. అమరావతికి భూములిచ్చిన రైతుల్ని వారు నమ్ముకున్న న్యాయం, ధర్మమే కాపాడుతుందని నరేంద్రకుమార్ చెప్పారు.


# డిసెంబర్ 3న టంపాలో
# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిధులుగా కోమటి జయరాం, మన్నవ మోహనకృష్ణ, సతీష్ వేమన**

టంపా (యుఎస్ఎఫ్): ఏడాది పొడవునా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరపాలన్న పార్టీ అధిష్టానం ఆదేశాలకు లోబడి యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ కోమటి జయరాం నేతృత్వంలో డిసెంబర్ 3వతేదీన టంపాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి విభాగం ప్రకటనలో తెలిపింది.

3న నిర్వహించే కార్యక్రమానికి అతిధులుగా కోమటి జయరాం, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ, ఎన్ఆర్ఐ టిడిపి నేత సతీష్ వేమన హాజరు కానున్నారు. అమెరికా కాలమానంలో ప్రకారం 3వతేదీ శనివారం సాయంత్రం 6.30గంటలకు టంపాలోని ఇండియన్ కల్చరల్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించనున్నారు. అమెరికాలో ఇప్పటి వరకు ప్రతి నెల ఒక సిటీలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఏడుచోట్ల ఉత్సవాలు నిర్వహించగా, ఎనిమిదో కార్యక్రమంగా టంపాలో నిర్వహించనున్నారు. మేలో మహానాడుతోపాటు బోస్టన్‌లో, జూన్‌లో న్యూజెర్సీ, జులైలో బేఏరియా, ఆగస్టులో చికాగో, సెప్టెంబర్‌లో మినో పోలిస్, అక్టోబర్‌లో మేరిల్యాండ్, నవంబర్‌లో కాన్సాస్ సిటీల్లో ఇప్పటి వరకు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు.



# నేటి నుంచి చంద్రన్న గోదావరి జిల్లాల పర్యటన

**లాంఛనంగా ఇదేం ఖర్మ రాష్ట్రానికి ప్రారంభం**

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 29: రాష్ట్రంలో రివర్స్ పాలన, ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు, సమస్యలు, విధ్వంసాలపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో నిర్వహించబోయే కార్యక్రమానికి అధినేత చంద్రబాబునాయుడు బుధవారం ఏలూరుజిల్లాలో శ్రీకారం చుట్టనున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకుజరిగే ఈకార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం విజయరాయిలో ప్రారంభిస్తారు. వివిధవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలసుకోవడం, ప్రజలతో చర్చించడం, ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలతో కార్యక్రమం సాగనుంది.గ్రామస్థాయి కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నేతలు వరకు అంతా ఇందులో భాగస్వాములు కానున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు మూడు రోజుల పాటు మూడు జిల్లాలలో రోడ్‌షోలు, సభల్లో పాల్గొననున్నారు. మొదటిరోజు దెందులూరు, చింతలపూడి,రెండో పోలవరం, కొవ్వూరు, మూడో రోజు నిడదవోలు,తాడేపల్లి గూడెం నియోజకవర్గాలలో చంద్రబాబు పర్యటించనున్నారు. డిశంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పార్టీశ్రేణులు,అసెంబ్లీ, పార్లమెంట్ ఇంచార్జ్‌లు, నాయకులు ఈ కార్యక్రమాన్ని తమతమ నియోజకవర్గాల్లో మొదలు పెడతారు.

# చంద్రబాబు కక్షతో ప్రాజెక్టులను పాడుబెడుతున్న జగన్‌రెడ్డి!

- మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజం
- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ఏర్పాట్ల పరిశీలన



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం), నవంబర్ 29: తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు చేతులమీదుగా బుధవారం విజయరాయిలో ప్రారంభం కానున్న ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమ ఏర్పాట్లను మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మంగళవారం స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. అంతకముందు తమ హయాంలో నిర్మించిన పట్టిసీమను ఉమ సందర్శించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు దూరదృష్టితో పట్టిసీమ నిర్మాణం చేస్తే... జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి తలుపులు మూసి, తాళాలు వేసి బూజు పట్టించారని దుయ్యబట్టారు. రాష్ట్రం ఒక మూరు?డి చేతిలో పడటంతో విలువైన ప్రాజెక్టులు నాశనమవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక సీజన్ మోటార్లు అడించలేదు, కనీసం పంపులు మోటార్లు ద్వారా నీరు కాల్వలో పారలేదంటే జగన్‌రెడ్డి ఎంత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారో తెలుసుకోవచ్చన్నారు. పంపు, మోటార్లు ఖాళీగా పెట్టి.. వాడకుండా వదిలేశారంటే రేపు వీటిని ఆడించాలంటే ఎంత ఖర్చవుతుందో ప్రభుత్వానికి అవగాహన లేదన్నారు. కేవలం కక్షపూరితమైన ఆలోచనతో హంద్రీనీవా నీరు శ్రీశైలం ప్రాజెక్టు నీరు అనంతపురానికి, కర్నూలుకి ఇవ్వకుండా పంటలు ఎండబెడుతున్నారని దుయ్యబట్టారు. డెల్టా ప్రాంతంలో రెండో పంటకు నీరు ఇవ్వకుండా రైతాంగాన్ని ఏడిపిస్తున్నారు. ఈ ప్రభుత్వం రైతులపై కూడా కక్ష గట్టిందని అన్నారు. పండించిన ధాన్యానికి డబ్బులు ఇవ్వడం లేదు, రెండో పంటకు నీరు ఇవ్వడం లేదు, నీరంతా సముద్రం పాలవుతోందని అన్నారు. చంద్రబాబునాయుడు చేపట్టిన విలువైన ప్రాజెక్టు ప్రపంచంలోనే ఒక అద్భుతమని, ఈ పట్టిసీమ గోదావరి, కృష్ణ నదిని కలిపే అపూర్వ ప్రాజెక్టు అని, అటువంటి ప్రాజెక్టు తలుపులు మూసేసి, బూజు పట్టేట్లు చేశారన్నారు. చింతలపూడి ఎత్తిపోతలను గాలికొదిలేశారని తెలిపారు. పోలవరం రైట్ కెనాల్‌లో 170 కిలోమీటర్లు నీరు నిలబెట్టుకోవచ్చు, అలాంటి ప్రాజెక్టులకు తాళాలు వేసి తలుపులు వేసి పాడు పెట్టేశారని దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు.



# జగన్‌రెడ్డి అరాచకాలపై తెలుగుమహిళ మాటమంతీ



కందుకూరు (చైతన్యరథం), నవంబర్ 29: కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండలం గుళ్ల పాదు, రాళ్లపాడు, దారకానిపాలెం గ్రామాల్లో నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళ అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, కందుకూరు నియోజకవర్గ అధ్యక్షురాలు దివి సౌభాగ్యం ఆధ్వర్యంలో మాటమంతీ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై సాగిస్తున్న దమనకాండ, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొమరి విజయమ్మ, పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు గోడ పద్మమ్మ, పార్లమెంట్ కార్యదర్శి కట్ట ప్రమీలమ్మ, కందుకూరు, గుడ్లూరు మండలం మహిళలు పాల్గొన్నారు.

## ఆముదాలవలసలో...



ఆమదాలవలస నియోజకవర్గం ఆమదాలవలస మండలంలోని అక్కివరం పంచాయతీ మహసాహెబ్‌పేట గ్రామంలో పెరిగిన నిత్యావసరల వస్తువుల ధరల పై మహిళలను కలిసి మాటమంతీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మహిళా కమిటీ సభ్యులు, హనుమంతు బాలకృష్ణ, బెండి రాము, నూక శ్రీనివాసరావు, బోనెల పున్నయ్య, హనుమంతు సాగర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో....

వెంకటగిరి(చైతన్యరథం), నవంబర్ 29: తిరుపతి పార్లమెంట్ పరిధిలో వెంకటగిరి నియోజకవర్గం పట్టణ 5వ వార్డులో తెలుగుమహిళలు మాటమంతీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ తెలుగుమహిళ అధ్యక్షురాలు మాధవి, వార్డ్ ఇంచార్జ్ మల్లారం లక్ష్మి, బాలనాగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమా నికి తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, నియోజ కవర్గ అధ్యక్షురాలు రుద్రాక్షల కౌసల్యమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యంగా మారాయని, మహిళలపై హత్యలు, అత్యాచారాలతో బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ (నారీ శేఖర్ ) భార్య నారీ షమీనా బాధలు చెప్పుకొని కన్నీళ్ల పర్య%శీ%తమయ్యింది. నారీ షమీనాకి అండగా నిలబడతామని, ఆమె తరపున పోరాడతామని తెలుగుమహిళలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్వతమ్మ, సుబ్బమ్మ, ప్రసన్న, ఇతర వార్డు మహిళలు పాల్గొన్నారు.

## బాపట్లలో...



బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ నియోజకవర్గ తెలుగుమహిళ పృధ్వీలత ఆధ్వ ర్యంలో 8,33వ వార్డులో మాటమాంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్థానిక మహిళలు,తెలుగుమహిళానేతలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగ న్మోహన్‌రెడ్డి పాలనలో మహిళలపై పెరిగిన అరాచకాలపై మహిళలను చైతన్య వంతం చేశారు.

## తణుకులో...



రాష్ట్ర తెలుగు మహిళ ఆధ్వర్యంలో చేపట్టిన మాటమాంతీ కార్యక్రమ కర పత్రాన్ని తణుకుపార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ మహిళా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పిటిసిలు పాల్గొన్నారు.



# టిడిపి హయాంలోనే తెలంగాణ సుభిక్షం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ



- టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్
- టిడిపిలోకి గద్వాల జిల్లా టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 29: పాడి పంటలతో తెలంగాణా రాష్ట్రం నేడు కళకళలాడుతోందంటే టిడిపి హయాంలో సాధించిన అభివృద్ధే ప్రధాన కారణమని టి.టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నుంచి టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలకు చెందిన పలువురు వివిధ కార్యకర్తలు గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గంజిపేట్ రాములు ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ కంభంపాటి రామ్మోహన్ రావు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి గ్రామగ్రామాన కళ్లెదుటకన్పిస్తోందని, టిడిపి హయాంలో తెలంగాణాలో సాధించిన ప్రగతిని ప్రజల్లోకి తీసు కెళ్లాలని కోరారు. తెలంగాణాలో ప్రతి ఇంటిపై టిడిపి జెండా ఎగరాలని, పార్టీకి పూర్వవైభవం కోసం కృషి చేయాలని కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా తదితర ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్, చంద్రబాబేనన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణా వ్యవహారాల సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ... మళ్లీ అన్నివర్గాల ప్రజలు టిడిపి వైపే చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పునర్ వైభవం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా బిసి మహసభ జిల్లా కన్వీనర్ జి.రాఘవేంద్ర ఆధ్వర్యంలో పార్టీలో చేరినవారిలో జక్కుల రాములు, కోరకొండ రాఘవేంద్ర, నారాయణ కమ్మరి, ఎల్లప్ప మాదిగ, కె.పరశురాములు, ఆంజనేయులు, శ్రీనివాసులు, రాజేశ్వర్, రామకృష్ణ, లక్ష్మణ మాండ్ల, జ.పరశురాములు తదితరులు ఉన్నారు.








# సభ్యత్వనమోదుపై శిక్షణ

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 29: తెలంగాణా ఐటిడిపి రాష్ట్ర విభాగం అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదుపై మంగళవారం ఎన్టీఆర్ భవన్‌లో యువకులకు శిక్షణ ఇచ్చారు.

ఈ శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్రపార్టీ వ్యవహారాల సమన్వయకర్త, కేంద్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్‌రావు హాజరై పలు సూచనలు చేశారు. ప్రతి నియోజకవర్గానికి 35వేల సభ్యత్వం చేర్పించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు.

సభ్యత్వనమోదులో ఏర్పడే సాంకేతిక సమస్యలను ఇక్కడ శిక్షణ పొందిన యువకులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వారధిగా పని చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ జాతీయఅధికార ప్రతినిధి తిరు నగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.





# జాతీయం
NATIONAL NEWS



## తమిళనాడులో భారీ వర్షాలు
### ఈరోడ్ జిల్లాకు వరద హెచ్చరిక

చెన్నై, నవంబరు 29: తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా భారీవర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దాంతో అధికారులు ఈరోడ్ జిల్లాకు వరద హెచ్చరిక జారీచేశారు. వాతావరణ శాఖ అందించిన వివరాల ప్రకారం ఈరోడ్ జిల్లాలోని సత్యమంగళం, గోబిచెట్టిపాళయం, గుండేరిపాళ్యం, అమ్మపేటలో భారీ వర్షాలు కురవడంతో వాగులు, నదులలో నీటి మట్టం పెరిగింది. జిల్లాలో 358.12 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గుండెరిపల్లం డ్యామ్ సామర్థ్యానికి మించి వరద నీరు చేరింది. అధికారులు సోమవారం 1,492 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలచేశారు. నదులు, చెరువుల సమీపంలోకి వెళ్లకూడదని చుట్టు పక్కల గ్రామాల ప్రజలను హెచ్చరించారు. గోబిచెట్టిపాలయంలో వరి పంటపొలాలు నీట మునిగాయి.దాంతో పంటనష్టాన్ని అంచనావేయాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖ సిబ్బందిని ఆదేశించారు.

## ఢిల్లీలో పెరుగుతోన్న వాయు కాలుష్యం

న్యూఢిల్లీ, నవంబరు 29: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతోంది. దాంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజుల నుంచి వరుసగా గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఢిల్లీ నగరం అంతటా దట్టంగా పొగమంచు కమ్ముకుని ఉంటుంది. పొగమంచు కారణంగా కొద్దిదూరంలోని వాహనాలుకూడా కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీలో మంగళవారం సగటుగాలి నాణ్యత రికార్డు స్థాయిలో 346కు పడిపోయింది. ఢిల్లీ యూనివర్సిటీ ఏరియాలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ)371 ఉంది. పుసా ఏరియాలో కాస్త తక్కువగా 341 నమోదైంది. ధిర్పూర్ ఏరియాలో అత్యంత దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఏక్యూఐ 460కి పడిపోయింది. నోయిడాలో 438గా రికార్డయ్యింది.


# ఎయిరిండియాలో విస్తారా విలీనం
## టాటా గ్రూప్ ప్రకటన



న్యూఢిల్లీ, నవంబరు 29: విస్తారా ఎయిర్ లైన్స్‌ను 2024 నాటికి ఎయిరిండియాలో విలీనం చేయనున్నట్లు టాటా గ్రూప్ మంగళవారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో మొత్తం 218 విమానాలతో దేశీయంగా, అంతర్జాతీయంగా ప్రధాన విమానయాన సంస్థగా ఎయిరిండియా అవతరించ నుంది. భారత అతిపెద్ద అంతర్జాతీయ విమాన సంస్థగా, దేశీయంగా రెండవ అతిపెద్ద క్యారియర్‌గా ఎయిరిండియా నిలవనుందని టాటా గ్రూప్ ఒక ప్రకటనలో తెలిపింది. అవసరమైన అనుమతులన్నీ పొందిన తరువాత ఎయిరిండియాలో విస్తారా విలీనమవనున్నట్లు పేర్కొంది. విలీన ఒప్పందంలో భాగంగా ఎయిరిండియాలో సింగపూర్ ఎయిర్‌లైన్స్(ఎస్ఐఏ) 25.1శాతం వాటా అంటే రూ.2,059 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ లావాదేవీ 2024 మార్చిలోగా పూర్తయ్యే అవకాశ ముందని కంపెనీ వివరించింది.

ఎయిరిండియాను ప్రపంచస్థాయి ఎయిర్‌లైన్స్ గా మార్చే క్రమంలో విస్తారా విలీనం ముఖ్యమైన మైలురాయి అని టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ప్రతి వినియోగదారుడు ప్రతిసారీ గొప్ప అనుభూతిని పొందడమే లక్ష్యంగా ఎయిరిండియాను రూపొందించనున్నట్లు తెలిపారు. నెట్‌వర్క్ విస్తరణతోపాటు విమానాల సంఖ్య పెంపుపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు కస్టమర్ల సంఖ్యను పెంచుకోవడం, భద్రత ప్రమాణాలు, విశ్వాసం పెంచుకునేందుకు సకాలంలో సర్వీసుల వంటి అంశాల మెరుగుదలకు కృషి చేస్తామన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో పూర్తి స్థాయి సర్వీసులను తక్కువ రేటుకే అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు.

# గుజరాత్‌లో ముగిసిన మొదటి దశ ఎన్నికల ప్రచారం



అహ్మదాబాద్, నవంబరు 29: గుజరాత్ శాసన సభ ఎన్నికల మొదటి దశ ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. డిసెంబరు 1న మొదటి దశ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో మొత్తం 89 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ పోటీ చేస్తున్నాయి. ఆమ్ ఆద్మీపార్టీ(ఆప్)88 స్థానాల్లో, బహుజన సమాజ్ వాదీ పార్టీ(బీఎస్పీ) 57స్థానాల్లో, ఏఐఎంఐఎం ఆరు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి.

దక్షిణ గుజరాత్, కచ్-సౌరాష్ట్ర ప్రాంతాల్లోని 19 జిల్లాల్లోని 89స్థానాల్లో 788 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. గురువారం జరుగనున్న ఓటింగ్‌లో దాదాపు 2కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గుజరాత్‌లో గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రధాన పోటీ బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉండేది. ఈసారి ఆప్ కూడా గట్టి పోటీ ఇస్తోంది. ఇక రెండో దశ పోలింగ్ డిసెంబరు 5న జరగుతుంది. డిసెంబరు 8న ఫలితాలు ప్రకటిస్తారు.

ప్రచారం చివరిరోజు బీజేపీ దాదాపు160 ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించింది.మూడు జిల్లాల్లో అమిత్‌షా, భావ్‌నగర్‌లో జేపీ నడ్డా, మాండ్వి, గాంధీధామ్‌లలో స్మృతి ఇరానీ ప్రచారం చేశారు. మొదటి దశ బీజేపీ ప్రచారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం వహించారు.కేంద్రహోం మంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆ పార్టీకి చెందిన ఇతర ముఖ్యనేతలు అనేక ర్యాలీల్లో ప్రసంగించారు. బీజేపీకి ప్రధాన పోటీదారుగా ఉన్న ఆప్ తరపున ఆపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జూలై నుంచి ఐదునెలల్లో మొత్తం రాష్ట్రమంతా కలియ తిరిగి ప్రచారానికి నాయకత్వం వహించారు.






# చైనాలో వెల్లువెత్తుతున్న నిరసనలు

లండన్: చైనాలో కఠిన కోవిడ్ ఆంక్షలకు వ్యతిరేకంగా ఆందోళనలు తీవ్రమయ్యాయి. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పదవి నుంచి దిగిపోవాలంటూ నినాదాలు ఆందోళనకారులు రోడ్డెక్కుతున్నారు.

దేశాధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గద్దె దిగాలని డిమాండ్ చేస్తున్నారు. పశ్చిమ ప్రావిన్స్ జిన్‌జాంగ్‌లో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో పది మంది మరణించడంతో పలు చోట్ల నిరసనలు చెలరేగాయి. ప్రజలు తెల్ల బ్యానర్లు పట్టుకుని నిరసన తెలుపుతున్నారు. షాంఘై, వుహాన్, బీజింగ్ వంటి ప్రధాన నగరాల్లో నిరసన ప్రదర్శనలు చెలరేగుతున్నాయి.



## డ్రగ్స్ తీసుకుని దొరికిపోయిన

# బౌద్ధ సన్యాసులు

థాయ్ ల్యాండ్ : థాయిలాండ్‌లోని ఓ బౌద్ధ ఆలయంలో సన్యాసులకు మాదక ద్రవ్యాల పరీక్షలు నిర్వహించగా అందరూ డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దీంతో వారందరినీ అక్కడి విధుల నుంచి తప్పించడంతో ఆలయం ఖాళీ అయిపోయింది. ఫెచాబున్ ప్రావిన్స్‌లోని బౌద్ధ ఆలయ ప్రధాన సన్యాసితో పాటు మరో నలుగురికి డ్రగ్ టెస్ట్‌లు చేయగా వారంతా మెథ్‌ఎంఫటమిన్ తీసుకున్నట్లు తేలిందని అక్కడి అధికారులను ఉటంకిస్తూ ఏఎఫ్‌పీ వార్తాసంస్థ వెల్లడించింది. మాదకద్రవ్యాలు తీసుకున్నట్లు తేలడంతో వారిని అక్కడి ఒక హెల్త్ క్లినిక్‌కు తరలించినట్లు ఫెచాబున్ ప్రావిన్స్ అధికారి బూన్‌లెర్ట్ థింటఫాయి తెలిపారు.

డ్రగ్స్ నిరోధం కోసం జాతీయ స్థాయిలో చేస్తున్న దాడులలో భాగంగా ఈ బౌద్ధ ఆలయంపై అధికారులు దాడులు చేసి అక్కడి బౌద్ధ సన్యాసులకు పరీక్షలు నిర్వహించారు.సోమవారం ఈ సన్యాసులకు మూత్ర పరీక్షలు చేయగా వారంతా మాదక ద్రవ్యాలు సేవించినట్లు తేలింది. దీంతో అధికారులు వారిని ఆలయ విధుల నుంచి తప్పించారు. 'బౌద్ధ సన్యాసులు లేకపోవడంతో 'మెరిట్ మేకింగ్' పూజలు చేయడానికి వీలుండదని సమీప గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు' అని థింటఫాయి చెప్పారు.బౌద్ధ సన్యాసులకు భోజనం పెట్టడం ద్వారా 'పుణ్యం' సంపాదించుకుంటామని భక్తులు చెబుతుంటారు.. దీన్నే బౌద్ధంలో మెరిట్ మేకింగ్ అంటుంటారు.స్థానికులు తమ మెరిట్ మేకింగ్ గురించి ఆందోళన వ్యక్తంచేస్తుండడంతో తాత్కాలికంగా ఈ ఆలయానికి వేరే బౌద్ధ సన్యాసులకు ఏర్పాటుచేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# దోమకాటుతో భూలోక నరకం!

## ఇన్ఫెక్షన్‌తో 30శస్త్రచికిత్సలు



జర్మనీ: జర్మనీకి చెందిన 27 ఏళ్ల వ్యక్తి సెబాస్టియన్ రోట్ష్కే దోమకాటుతో బతికుండగానే నరకం చూశాడు. టైగర్ దోమ కాటుకు అతడు జీవితంలో అత్యంత దారుణమైన అనుభవాన్ని చవిచూశాడు. కొన్నివారాల పాటు సెబాస్టియన్ కోమాలోనే ఉన్నాడు. శరీరంలో వివిధ అవయవాలకు ఇన్‌ఫెక్షన్ సోకగా.. వైద్యులు 30 శస్త్రచికిత్సలు చేశారు. అంతేకాదు సెబాస్టియన్ రెండు కాలివేళ్లను వైద్యులు తొలిగించారు. ఓ చిన్న దోమ సెబాస్టియన్ జీవితాన్నే పూర్తిగా నాశనం చేసింది. డైలీ స్టార్ నివేదిక ప్రకారం... జర్మనీలోని రోడర్‌మార్క్‌లో సెబాస్టియన్ రోట్ష్కే నివాసం ఉంటున్నాడు. కొన్ని రోజుల క్రితం టైగర్ దోమ అతడిని కుట్టింది. టైగర్ దోమ కాటు కారణంగా ప్రాణాంతక బాక్టీరియా సెబాస్టియన్ శరీరం అంతటా వ్యాపించింది. దాంతో అతడు బ్లడ్ పాయిజనింగ్‌తో బాధపడ్డాడు. క్రమక్రమంగా కాలేయం, మూత్రపిండాలు, గుండె మరియు ఊపిరితిత్తులు పాడయ్యాయి. ఆపై కోమాలోకి వెళ్లిపోయాడు. బాక్టీరియా కాయానంగా అతని ఎడమ కాలి తొడ పూర్తిగా పాడైంది. ఆ ప్రాంతంలో ఏర్పడిన చీము తొలగించడానికి చర్మ మార్పిడి చేశారు వైద్యులు. టైగర్ దోమ కాటు కారణంగా సెబాస్టియన్ రోట్ష్కే ఏకంగా 30 శస్త్రచికిత్సలు చేయించుకున్నాడు. దాంతో సెబాస్టియన్ బతికుండగానే నరకం చూశాడు. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడు. 'టైగర్ దోమ ఎక్కడ కుట్టిందో నాకు తెలియదు. దాని కాణంగా నేను మంచానపడ్డా. జ్వరం వచ్చింది. ఏదీ తినలేకపోయా. మొత్తం చెమటలు పట్టేవి. నా ఎడమ తొడ మీద చీము ఏర్పడింది. ఇక నా పని అయిపొయింది అనుకున్నా. ఆసియా టైగర్ దోమ కాటేసింది డాక్టర్లు చాలా త్వరగా గుర్తించారు. స్పెషలిస్ట్ వైద్యుడి సాయంతో కోలుకుంటున్నా' అని సెబాస్టియన్ డైలీ స్టార్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు.

# చంద్రబాబు జిల్లా పర్యటనను విజయవంతం చేద్దాం

**పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమండ్రి, నవంబర్ 29 (చైతన్యరథం):** చంద్ర బాబు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక గాంధీపురం ప్రియాంక గార్డెన్స్‌లో రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతి థులుగా మాజీ హోంశాఖ మంత్రి,పెద్దాపురం నియో జకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, రాజమండ్రి తెలుగుదేశంపార్టీ పార్లమెంటు అధ్యక్షులు కే.స్ జవ హార్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని కృష్ణ పాల్గొన్నారు. ముందుగా నంద మూరి తారక రామారావు విగ్రహానికి పూలు మాలలు వేసి వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాం గం నడుస్తుందని, ఈ అవినీతి ప్రభుత్వాన్ని గొంతు ఎత్తి ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు బనాయించి వారిని అక్రమంగా జైల్లోకి తోస్తున్నారని గోరంట్ల మండిపడ్డారు. రాష్ట్రంలోని, ప్రజలలోను మార్పు మొద లైందని రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడుకు ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఈ ముఖ్యమంత్రి, వారి నాయకులు ఏదో విధంగా ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని తెలిపారు. అమరావతి రైతు లు పాదయాత్రను అడ్డుకోవదానికి అర్ధాంతరంగా రోడ్డు, రైల్వే బ్రిడ్జిని మూసి వేశారని, ఈ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా రాజమండ్రిలో అమరావతి రైతుల పాదయాత్రను విజయవంతం చేశారన్నారు. అలాగే ఇప్పుడు 1వ తేదీన కొవ్వూరులో జరగబోయే చంద్రబాబు జిల్లా పర్యటనను విజయవంతం చేయాల న్నారు. ఆ జనసంద్రోహాన్ని చూసి ఈ ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికి గుండెల్లో రైలు పరిగెత్తాలని నియో జకవర్గంలో ఉన్న ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త, తెలుగుదేశం పార్టీ అభిమాని అందరూ కలిసివచ్చి దీనిని విజయవంతం చేయాలని గోరంట్ల పిలుపుని చ్చారు. అలాగే పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయ ల చినరాజప్ప మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని, ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రికి చర మగీతం పాడాలని, కొవ్వూరులో జరిగే చంద్రబాబు పర్యాటనకు అందరూ కలిసి రావాలని తెలియజేశా రు. తెలుగుదేశంపార్టీ రాజమండ్రి పార్లమెంటు అధ్య క్షులు జవహర్ మాట్లాడుతూ మళ్లీ చంద్రన్నను అధి కారంలోకి తీసుకువచ్చేంత వరకు ప్రతిఒక్క నాయకు డు కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి వెలు గుబంటి ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి యర్ర వేణుగోపాల్, రూరల్ మండల టిడిపి అధ్య క్షులు మచ్చేటి ప్రసాద్, కడియం మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్, మార్గాన్ని సత్య నారాయణ,మార్ని వాసుదేవ్, గంగిన హనుమంత రావు, మజ్జి పద్మావతి, కొయ్యన కుమారి, చెల్లుబో యిన శ్రీనివాస్, పిల్లా తనుజ,జల్ది కృపారావు, పండూ రి అప్పారావు, నున్న కృష్ణ, కురుకూరి కిషోర్, గంగిన నాని,తిరుమలరావు పుక్కల సత్తిబాబు, దండమూరి ప్రసాద్, వల్లేపల్లి ప్రసాద్, బొప్పన నానాజీ, పిన్నింటి ఈశ్వరుడు,ప్రత్తిపాటి రామారావు చౌదరి, పితాని శివ రామకృష్ణ, షేక్ సిద్ధయ్య, జోగు చక్రవర్తి, దారా అన్న వరం,ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు,వరగోగులు వెంక టేశ్వరరావు, శీలం రవి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా భ్రష్టుపట్టించారు

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



మైలవరం, నవంబర్ 29, (చైతన్యరథం): జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా భ్రష్టుపట్టించారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. గొల్లపూడి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పలువురు దేవినేని ఉమాను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని అన్నివిధాలా భ్రష్టుపట్టించడమే కాకుండా అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర ప్రజలు అనుకుంటున్న ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఇదే నినాదంతో ప్రజాక్షేత్రంలో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. అనంతరం పరసా గోపి కుమారుడు జగదీష్ పుట్టిన సంద ర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గూడెం మండలానికి చెందిన బూరుగుగూడెం,రంగాపురం, రాఘవాపురం, రెడ్డిగూడెం, అన్నేరావుపేట,మద్దులపర్వ గ్రామాల గెలుపొందిన ఆటో యూని యన్ వర్కర్లు, గొల్లపూడి గూండ్రు సుధీర్‌బాబు,గద్దల బాబురావు, వెంపటి రవీంద్రబాబు, పడిసాల బాబు, పల్లెపాము వెంకీ, పల్లెపాము చిన్ని, షేక్ బాషీ, షేక్ చిన్న బాజీ, జె.రామకృష్ణ, మట్టకొయ్య నాగరాజు, పడిశాల చిట్టియ్య, పడి సాల కాసోబు, విస్సంపల్లి సూరయ్య, వీరంకి మురళీ, పార్టీ నేతలు గూండ్రు రామకోటేశ్వరరావు, పరసా గోపి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ పుల్లారావు సమీక్ష**

తాడేపల్లిగూడెం(చైతన్యరథం), నవంబర్ 29: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మూడురోజులపాటు ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృ త్వంలో మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు.

చంద్రబాబునాయుడు బుధవారం నుంచి పర్యటించే దెందులూరు నియోజకవర్గం విజయరాయ్ గ్రామం, చింతలపూడి, తాడేపల్లిగూడెం, నిడదవోలు, కొవ్వూరు నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాలను సందర్శించిన పుల్లారావు అక్కడినేతలతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ పర్యటనలో పుల్లారావు వెంట రాజమండ్రి పార్లమెంటుపార్టీ అధ్య క్షుడు కెఎస్ జవహర్, ఏలూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజ నేయులు, సీనియర్‌నేతలు మంతెన సత్యనారాయణరాజు, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తదితరులు ఉన్నారు.





## బటన్‌రెడ్డి బటన్ నొక్కి ఇచ్చేది

# విద్యా దీవెన కాదు.. దగా దీవెన

### తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు

మదనపల్లి, నవంబర్ 29, (చైతన్యరథం): బటన్‌రెడ్డి బటన్ నొక్కి ఇచ్చేది విద్యా దీవెన కాదు.. దగా దీవెన అని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఎద్దేవ చేశారు. మదనపల్లికి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా జగన్ రెడ్డి మదనపల్లికి ఏ మొహం పెట్టుకొని వస్తున్నావ్ అని ప్రశ్నించారు. బటన్ రెడ్డి విద్యా దీవెనను ప్రతిసంవత్సరం వేస్తాను అని మాయమాటలు చెప్పి సగం మంది కి పైగా లేపేశారన్నారు. ఆ విద్యార్థులందరూ మాతో చెప్పుకొని బాధపతున్నారని చెప్పారు. ఒపక్క కాలేజీ యాజమాన్యాలు మాకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదు అని బ్యాలెన్స్ ఫిజు కడితేనే హాల్ టికెట్స్ ఇచ్చి ఏగ్జామ్స్ రాయనిస్తాము అని విద్యార్థులను భయపెడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఒకేసారి 16 లక్షలు మందికి ఫీజు రియెంబర్స్మెంట్ కింద ఇచ్చిన ఘనత చంద్రబాబుది అని గుర్తుచేశారు. మదనపల్లెలో 30వేల మంది దాక చేనేత కార్మికులు ఉంటే నేతన్న నేస్తం ప్రతి ఒక్కరికి ఇస్తాను అని 3వేల మందికే ఇచ్చారన్నారు. మదనపల్లి జిల్లా గా తెచ్చుకోలేని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే లు ఇక్కడ ఉండటం సిగ్గుచేటు. ప్రజలు బటన్ రెడ్డి మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరు. మిమ్మల్ని, నేనే మరో ముఖ్యమంత్రి అని చెప్పుకోనే పెద్దిరెడ్డి ని, ఎంపీ మిథున్ రెడ్డి ని చిత్తు చిత్తుగా ఓడించి ఈ రాష్టం నుండి తరిమి కొట్టె రోజులు దగ్గరలోనే వున్నాయని శ్రీరాం చినబాబు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎస్.ఏ మస్తాన్, పఠాన్ ఖాదర్ ఖాన్, త్యాగరాజు, తెలుగుయువత నాయకులు రాటకొండ విష్ణు, టీడీపీ నాయకులు, తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అమరావతిపై హైకోర్టు గతంలోనే స్పష్టమైన తీర్పు ఇచ్చింది

### మాజీ మంత్రి బండారు సత్యనారాయణ

విశాఖ, నవంబర్ 29(చైతన్యరథం): అమరావతి పై హైకోర్టు గతంలోనే స్పష్టమైన తీర్పు ఇచ్చిందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం విశాఖ జిల్లాపార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు చెప్పిందొకటైతే వైసీపీ నేతలు చెప్పింది మరొకటి అన్నారు. ప్రెస్‌మీట్‌లో సజ్జలమాట్లాడినదానిలో అర్థం లేదన్నారు. ప్రజలను మభ్యపెట్టేవిధంగా వైసీపీనేతలు వక్రీకరించారని తెలిపారు. సిగ్గులేకుండా స్పీకర్ తమ్మినేని సీతారామ్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మూడు రాజధానులపై సుప్రీం కోర్టు క్లియరెన్స్ ఇచ్చిందా అనిప్రశ్నించారు. దోచుకున్న భూములన్నీ అమ్మకాలు అవుతున్నాయని, వాటిని అమ్ముకునేందుకు కోర్టు తీర్పుని వక్రీకరిస్తున్నారని, నిజంగా కోర్టు అనుకూలంగా ఉంటే ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. సీఎం జగన్ నేరుగా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లలేని పరిస్థితి ఉంది. అత్యధిక సీట్లు గెలిపించిన రాయలసీమ వాళ్ళని జగన్ మోసం చేస్తున్నారు. ధైర్యం ఉంటే జడ్జిమెంట్‌పై పాయింట్ టు పాయింట్ డిస్కస్ చేద్దాం రాగలరా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకూ వేచి ఉందామన్నారు. తనకు భద్రత లేదని మీ బాబాయి కూతురే స్వయంగా



చెప్పడం సిగ్గుచేటు. మీ బాబాయ్ కూతురే సిబిఐ తో దర్యాప్తు జరిపించాలని కోరుకుంది. మీ బాబాయ్ కూతురు ఇక్కడ బెదిరిస్తున్నారని సుప్రీంకోర్టుకి వెళ్ళింది. అవినాష్‌రెడ్డి చంపారని స్వయానా మీ చెల్లెలు షర్మిలానే చెప్పింది. సొంత బాబాయి కూతురుకి రక్షణ లేదు. నీకు చిత్తశుద్ధి ఉంటే బాబాయ్ కూతురుకి న్యాయం జరిగేలా చూడాలి. మొత్తం మర్డర్ డ్రామా అంతా జగన్‌కి తెలిసి కూడా ఊరుకున్నారు. ఈ కేసులో దోసులందరిని హైదరాబాద్ జైలుకి మార్పిస్తే గొడ్డలిపోటు జగన్‌ని జైలుకి పంపించే ఆస్కారముందని మాజీ మంత్రిబండారు సత్యనారాయణ వివరించారు.

# జగన్ పులివెందుల పులికాదు.. పిల్లి

### టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్



మదనపల్లె, నవంబర్ 29, (చైతన్యరథం): జగన్ పులివెందుల పులికాదు.. పిల్లి అని టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికారప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నల్లరంగు వేయడంపై ఆయన మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిమ్మనపల్లె సర్కిల్ వద్ద ఆర్.జే.వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ చిత్రపటానికి నల్ల రంగు వేయడం హేయమైన చర్య అన్నారు. పరదాల మాటున, బ్యారికెడ్ల మధ్యలో వేళ్ళే ఖర్మ నీకెందుకయ్యా జగన్మోహన్‌రెడ్డి అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి మదనపల్లెకు విచ్చేయుచున్న సందర్భంగా బీటీ కళాశాలవద్ద ఉన్న ఎన్టీఆర్ ఫోటోకు నల్ల రంగు వేయడం హేయమైన చర్య అన్నారు.దానికి నిరసనగా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ధర్నా చేయాలని నిర్ణయిస్తే అది తెలిసిన అధికారులు, వైసిపి వారు రాత్రికిరాత్రే తిరిగి ఎన్టీఆర్ చిత్రంగీయడం జరిగిందన్నారు. టీడిపి నాయకులు,కార్యకర్తల తెగువ ఏమిటో ఈచర్య ద్వారా అందరికీ తెలిసిందన్నారు.దీనికి గుర్తుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగిందన్నారు. అసలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మదనపల్లె ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. ఫీజు రీయంబర్సమెంట్‌కు పేరు మార్చి బటన్ నొక్కుడు కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. పరదాల చాటున, బారికెడ్ల మాటున వెళ్ళడం ఎందుకని ప్రశ్నించారు.నీవు వస్తే ట్రాఫిక్‌సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులు పడతారని అన్నారు. ఎలాగు వస్తు న్నావు కనీసం మదనపల్లె అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి లక్షుమన్న, నవీన్ చౌదరి, పటాన్ ఖాదర్ ఖాన్, విజయమ్మ, అరుణ్‌తేజ్, ప్రణయ్ రాయల్ పాల్గొన్నారు.

# మళ్ళీ టిడిపిని అధికారంలోకి తీసుకురావాలి

## మాజీ శాసన సభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్



గుంతకల్లు, నవంబర్ 29 (చైతన్యరథం): మళ్ళీ తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తీసుకురావాలని మాజీ శాసన సభ్యులు ఆర్.జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గుంతకల్లులోని తన క్యాంపు కార్యాలయం నందు పామిడి పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జితేంద్రగౌడ్ మాట్లాడుతూ ఇక నుంచి ప్రజలతోనే మన పయనం అన్నారు. డిసెంబర్ 1వ తారీకు నుండి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతిఒక్క తెలుగుదేశంపార్టీ నాయకుడు,కార్యకర్త ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.అందరూకలిసి ప్రస్తుతం మనరాష్ట్ర పరిస్థితి ఎలాఉందొ ప్రతిఒక్క గ్రామం తిరిగి ప్రజలకు తెలియజేయాలన్నారు.జగన్‌రెడ్డి ప్రభుత్వంఎలా ఇబ్బందులకు గురిచేస్తున్నది ప్రజలకువివరించాల్సిన బాధ్యత మనఅందరి మీద ఉందన్నారు. అందుకుగాను కలిసి కట్టుగా పోరాడి మళ్ళీ తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు.కార్యక్రమంలో పామిడి పట్టణ,మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, గుంతకల్లు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కులను కాలరాస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం

## టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను



బాపట్ల(చైతన్యరథం), నవంబర్ 29: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల ప్రాథమిక హక్కులు హరించే విధంగా ఎస్టీ లను అణచివేసే ధోరణితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని బాపట్ల పార్లమెంటు టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను దుయ్యబట్టారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్టీ ల మీద జరుగుతున్న దాడులు ,అన్యాయాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలశెట్టి శ్రీను మాట్లాడుతూ... అందరికి సమాన హక్కులు ఉండేలా భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా దళిత, గిరిజనలకు సిద్ధించిన రాజ్యాంగపరమైన హక్కులు జగన్ పాలనలో నిలువునా తగలబడి పోతున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా వారికి అందాల్సిన ప్రయోజనాలు కూడా నేడు అందడం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధి కొరకు 18రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారు. రాజకీయంగా గుర్తింపు ఇస్తూ అనేక పదవులు కేటాయించారు. 500మంది జనాభా ఉన్న గిరిజన గూడాలు, లంబడి తండాలు, చెంచు గూడాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటుచేసి నిధులు ఇచ్చి వాటిని అభివృద్ధి చేశారు. జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్ర లో దళిత, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చి, మోసపూరిత మాటలతో ఓట్లు వేయించుకుని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఉన్న 32 లక్షల మంది గిరిజన ప్రజానీకానికి తీరని ద్రోహం చేశారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను కూడా నవరత్నాలకు మళ్లించుకోగా, ప్రశ్నించలేని పరిస్థితి లో ఎస్టీ కమిషన్ ఉండడం దురదృష్టం. గిరిజనులకు చేస్తున్న అన్యాయలను కప్పిపుచ్చుకునేందుకే జగన్ రెడ్డి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో గిరిజనులందరికీ న్యాయం జరగాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలి, అందరం కలసికట్టుగా వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడి వారికి తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం నాయకులు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు ఛుక్కా పాల్ రాజ్, నంబూరి ఏడుకొండలు, కోమగిరి నాగేశ్వరరావు, అద్దురి వెంకటేశ్వర్లు, ఇండ్ల శ్రీనివాసరావు, రామారి కుమార్, పొన్నదాసు వెంకటేశ్వర్లు, పొట్లూరి రాజశేఖర్, గోస రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వివేకా కేసు బదిలీ

# ప్రభుత్వానికి చెంపపెట్టు

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్

కడప, నవంబర్ 29, (చైతన్యరథం): వివేకా కేసు బదిలీప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య కేసును సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రాజీనామా చేయాలన్నారు. సొంత బాబాయ్ హత్యను నిష్పక్షపాతంగా విచారణ జరగడానికి సహకరించని జగన్ ముఖ్యమంత్రి పీఠానికి అనర్హుడని తేల్చి చెప్పారు. వివేకానందరెడ్డి కేసు బదిలీపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వానికి సిగ్గొచ్చేలా చేశాయన్నారు. జగన్‌వల్ల రాష్ట్ర పోలీసు ప్రతిష్ట మంటకలిసిందని తెలిపారు. కేంద్రం రాష్ట్ర డిజిపిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా పరువు పోగొట్టుకున్న పోలీసులు సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో కళ్లుతెరిచి నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నైతికబాధ్యత వహిస్తూతక్షణం సీఎం రాజీనామా చేయాలనికోరారు. వివేకా కుమార్తెకు ఇప్పటికైన న్యాయంజరగాలని కోరుకుంటున్నామన్నారు. హరితవర్స్‌లో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, జిల్లామైనారిటీ కమిటీ ఉపాధ్యక్షుడు అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతోనైనా వైసీపీ నాయకులు కళ్ళు తెరవాలి

## పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి

సాలూరు, నవంబర్ 29, (చైతన్యరథం): సుప్రీం కోర్టు తీర్పుతోనైనా వైసీపీ నాయకులు కళ్ళు తెరవాలని పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం సాలూరు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అమరావతే ఆంధ్రుల ఏకైక రాజధానిగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా సిగ్గు లేకుండా పోతోందన్నారు. మూడున్నర ఏళ్లుగా ఏపీలో మూడు రాజధానులు కడతామనే గొప్పలు తప్ప సరైన పాలన లేదన్నారు. జగన్‌రెడ్డి పాలనలో మూడున్నర ఏళ్ళు గడిచినా అభివృద్ధి లేదు, సంక్షేమము లేదన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలన, ఆటవిక విధానాలు కొనసాగుతున్నాయన్నారు. పాలన చేతకాక అభివృద్ధి చేయలేక మూడు రాజధానులు కడతామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజల దృష్టిని మళ్లించడానికి జగన్ తెగ ఆరాటపడుతున్నారన్నారు. కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు.



# రాయలసీమ అభివృద్ధి, హక్కుల రక్షణే ధ్యేయం!

**తిరుపతిలో టిటిపి ముఖ్యనేతల రౌండ్ టేబుల్ సమావేశం ◆ జె-గ్యాంగ్ జగన్నాటకాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని నిర్ణయం**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి)

రాయలసీమ అభివృద్ధి, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యాన తిరుపతి సమీపంలోని రేణిగుంట వై కన్వెన్షన్ హాలులో టిడిపి ముఖ్య నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మాజీమంత్రులు కాల్వ శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, బికె పార్థసారథి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, పార్టీ సీనియర్ నేతలు పయ్యావుల కేశవ్, కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సుగుణమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ అభివృద్ధి కోసం రూపొందించిన డిక్లరేషన్‌ను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. స్వార్థప్రయోజనాల కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న జె-గ్యాంగ్ జగన్నాటకాన్ని సమావేశం తూర్పార బట్టింది. సాగు, తాగునీటిప్రాజెక్టులతోపాటు కియావంటి భారీ పరిశ్రమలను రప్పించి సీమ బిడ్డలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశంపార్టీకే దక్కుతుందని సమావేశం పేర్కొంది. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు జె-గ్యాంగ్ ఆడుతున్న మూడుముక్క లాట వెనుక ఉన్న అంతర్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని సమావేశం నిర్ణయించింది.

# వైసీపీ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా కట్టలేదు

**తుని టీడీపీ ఇంచార్జ్ యనమల కృష్ణుడు**




తుని, నవంబర్ 29, (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్క ఇల్లు కూడా కట్టలేదని తుని టీడీపీ ఇంచార్జ్ యనమల కృష్ణుడు పేర్కొనారు. "మీ ఇంటికి - మీ కృష్ణుడు" ఇంటింటికి ప్రచారం, బాదుడే - బాదుడు కార్యక్రమాలు 12వ రోజుకు చేరిన సందర్భంగా తుని మండలం, కుమ్మరిలోవ గ్రామంలోని ఎస్సి కాలనీ, కొత్త కుమ్మరిలోవ కాలనిలలో యనమల కృష్ణుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చాము. వైఎస్సార్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. మళ్లీ తెలుగుదేశం పార్టీ వచ్చాక ఆ స్థలాల్లో ఇల్లు నిర్మించి ఇస్తాం. వైసీపీ వాళ్ళు గ్రామాలకు దూరంగా నివాసానికి ఉపయోగపడని ఇళ్ల స్థలాలు ఎక్కడో ఊరికి దూరంగా ముంపు ప్రాంతాలలో, కొండలలో, గుంతల్లో ఇచ్చారు. అక్కడకి వెళ్ళడానికి ఎవరు ఇష్ట పడట్లేదు. పట్టాలు వెనక్కి తెసేసుకుంటాం అన్నా కూడా ఎవరు వెళ్లట్లేదు. రాష్ట్రంలో వంద శాతం ఇల్లు ఇచ్చామని చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి పది శాతం కూడా ఇవ్వలేదు. అన్నీ అబద్ధాలు చెబుతున్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు హయాంలో కట్టిన ఇల్లు, చంద్రబాబునాయుడు హయాంలో వేసిన రోడ్లు, చేసిన అభివృద్ధి, సంక్షేమాలు తప్ప ఈమూడున్నర సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం ఒక ఇల్లు కూడా కట్టలేదు, ఎక్కడ కూడా ఒక తట్ట మట్టి వేయలేదు. వైయస్సార్ ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదని గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు పంచిపెట్టి ప్రజలకు వివరించారు. కొత్త కుమ్మరిలోవలో ప్రజలతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రామాలయం నిర్మిస్తామని అలాగే తలుపులమ్మ లోవకి వెళ్లే రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అన్ని వర్గాలవారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రెసిడెంట్ అప్పన రమేష్, కాకినాడ జిల్లా వెలమ కమిటీ కన్వీనర్ పోతల రాంబాబు, తుని నియోజకవర్గ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జక్కాన రాము నాయుడు, మాజీ ప్రెసిడెంట్ జక్కాన లోవలు, గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువత పాల్గొన్నారు.




# రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేదు

**మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్**

తుళ్లూరు, నవంబర్ 29, (చైతన్యరథం) : రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేదని, భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులు కాలరాస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తుళ్లూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆర్టీఎస్ ట్రెనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నాడు జగన్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడి హెూదాలో అమరావతి రాజధానిగా ఉండాలని,30వేల ఎకరాలతో రాజధానినిర్మిస్తే తనకు అభ్యంతరం లేదని.. అందుకే ఇక్కడే నివాసాన్నికూడా ఏర్పరుచుకున్నానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చి, మడమ తిప్పారన్నారు. ప్రజలు ఆ మాటలు మర్చిపోలేదన్నారు. అమరావతి రైతుల పాదయాత్రకు కోర్టు అనుమతించినా, మహిళా రైతుల పట్ల పోలీసులతో కర్కశంగా ప్రవర్తించమని ఆదేశాలు ఇచ్చి, పౌరహక్కులను కాలరాసారన్నారు. జగన్‌రెడ్డి చేతకానితనంతో ఏపీ నానాటికి దీనస్థితికి చేరుకుందన్నారు. రోడ్లు లేవు, పరిశ్రమలురావు, ధరలు పెంచేశారు, పన్నులు బాది సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ఎదిరించిన వారెవరైనా అరెస్టు చేసి, వారిని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో కోర్టులు ఉండటం వల్లనే ప్రజాస్వామ్యం బ్రతుకుతోందన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్నారు. తుళ్ళూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంఛార్జి లు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు , యూనిట్ ఇంఛార్జులు ,బూత్ కన్వీనర్లు,బూత్ ఇంఛార్జి లకు శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


సియం జగన్
క్రమం తప్పకుండా
వెళ్ళేది ఎక్కడికి?
(A) ప్రజలు కష్టాల్లో
ఉంటే పరామర్శకి
(B) సెక్రటేరియట్‌కి
(C) శుక్రవారం కోర్టుకి
(D) ఎవరు పిలిచినా
మిస్ అవ్వకుండా
పెళ్ళిళ్ళు, పేరంటానికి


నీ పరిపాలనపై
సొంత కుటుంబానికి నమ్మకం లేదు..
దేశ అత్యున్నత న్యాయస్థానానికి
నమ్మకం లేదు...
ప్రజలకు నమ్మకం లేదు...
వైఎస్ వివేకా హత్య కేసు
విచారణ తెలంగాణకు బదిలీ
తాజా
హత్యకేసులో సాక్ష్యాధారాలను
ధ్వంసం చేసిన ఆధారాలు
ఉన్నాయి: సుప్రీంకోర్టు
ఇంకా ఎందుకు
జగన్ రెడ్డి
ఆ పదవి నీకు?